తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 08 డిసెంబర్ 2024 | పేజీలు-22

## రక్షణ శాఖ సహాయ మంత్రికి బెదిరింపు..

## 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్

**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ మొబైల్ ఫోన్‌కు బెదిరింపు మెసేజ్ వచ్చింది. ఆగంతకులు రూ.50 లక్షలు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి సంజయ్ సేథ్ దీని గురించి ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం సాయంత్రం రూ. 50 లక్షల దోపిడీకి సంబంధించిన బెదిరింపు సందేశం వచ్చిందని ఆయన ధృవీకరించారు. ఆ వెంటనే ఢిల్లీ సీనియర్ పోలీస్ అధికారిని కలిసి దీని గురించి చెప్పానన్నారు. డీసీపీ, ఇతర సీనియర్ పోలీస్ అధికారులు ఈ అంశంపై దర్యాప్తు చేస్తున్నారని శనివారం వెల్లడించారు. అలాగే జార?ండ్ డీజీపీ అనురాగ్ గుప్తాతో కూడా స్వయంగా మాట్లాడి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కాగా, ఇలాంటి బెదిరింపులపై వీలైనంత త్వరగా స్పందించాలని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ తెలిపారు.

# తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం

- అబద్ధాలతో అధికారంలోకి.. కాంగ్రెస్‌పై నడ్డా ఫైర్
- అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
- ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంది
- ప్రజల వికాసానికి బీజేపీ పని చేస్తుంది
- తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్న నడ్డా..



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. శనివారం నాడు సరూర్‌నగర్‌లోని బీజేపీ నిర్వహించిన బహిరంగ సభలో జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అబద్ధాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోందన్నారు. ప్రజల వికాసానికి బీజేపీ పని చేస్తుందని చెప్పారు నడ్డా. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్న నడ్డా.. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నారు. విపక్షాలన్నీ ఏకమైనప్పటికీ మూడోసారి మోదీని గెలిపించారన్నారు. 70 ఏళ్లుగా ప్రభుత్వ వ్యతిరేకత గురించి వింటూ వచ్చామని.. మోదీ పాలనపై మాత్రం ఇంత వరకూ ఆ మాట లేదని నడ్డా చెప్పుకొచ్చారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. తెలంగాణలో మార్పు బీజేపీతోనే - మిగతా3లో



## అధికారం మాత్రమే పోయింది

- బీఆర్ఎస్‌పై ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు : కేటీఆర్
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది
- గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది
- సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు.

## హిమాచల్‌ను వణికించిన వరుస భూకంపాలు



- స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు కంపించిన భూమి
- రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడి
- తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది.

## 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు

# కేసీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన జరిగే.. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానించారు. ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందానికి మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వంశిధర్ రావు తదితరులు సాదర స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.



## మరో 15 ఏళ్లు కాంగ్రెస్సే

-మొదటిపేజీ తరువాయి

అధికారంలో ఉంటుందని నమ్ముతున్నామని మనసులోని మాట బయటపెట్టారు.విప్‌లు, ఎమ్మెల్సీలు, నామినేట్ పోస్ట్ విషయంలో సామాజిక న్యాయాన్ని పాటించామని తెలిపారు. ఉద్యమం నుంచి ఉద్భవించిన తెలంగాణకి ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని వివరించారు. బతుకమ్మను తొలగించామని, దాన్ని వాళ్ళ పేటెంట్‌గా బీఆర్ఎస్ సీన్ చేసే ప్రయత్నం చేస్తోందన్నారు.వెలమ సామాజిక వర్గంపై షాద్ నగర్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను వ్యక్తిగతంగా చూస్తున్నామని, పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. కులం గురించి మతం గురించి వేరొక వ్యక్తి గురించి మాట్లాడటం ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సమర్థించదన్నారు. ముఖ్యమంత్రితో ఈ విషయంపై చర్చించి షాద్‌నగర్ ఎమ్మెల్యేను వివరణ ఇవ్వమని కోరామని, ఇవాళ లేదా రేపు గానీ సమాధానం ఇస్తారన్నారు.మంత్రి కొండా సురేఖ గతంలో నాగార్జున ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలు వివరణ ఇచ్చారని, ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా గట్టిగా చర్యలు తీసుకుంటామన్నారు. దాదాపు అన్ని హామీలు పూర్తి చేశామని, త్వరలో మరికొన్ని హామీలు త్వరలోనే నెరవేర్చబోతున్నా మన్నారు. ప్రచారంలో ముందుకు వెళ్లే విధంగా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశామన్నారు. ఏడాది పాలన హ్యాపీగా ఉందన్నారు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.

# గంజాయి, డ్రగ్స్‌పై ఫోకస్ పెట్టాలి

## పోలీసులకు మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు

**ఖమ్మం :** విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా పోలీస్‌లు ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఖమ్మం నగరంలో మామిళ్ళగూడెం, సారథి నగర్ కాలనీలను అనుసంధానం చేసే రైల్వే అండర్ మినీ బ్రిడ్జిని ఇవాళ(శనివారం) మంత్రి తుమ్మల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ....ఖమ్మం నగరంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా ఉన్నపుడు అండర్ బ్రిడ్జిని తాను శాంక్షన్ చేశానని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నపుడు శంకుస్థాపన చేశానని గుర్తుచేశారు. ప్రజా పాలన ఏడాదిలో ఆర్.యుబీ ప్రారంభోత్సవం చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం నగరంలో విశాలమైన రహదారులు, పార్క్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. 500 ఎకరాలు ఉన్న వెలుగుమట్ల పార్క్‌ను ఖమ్మం నగరానికి పర్యాటక ప్రదేశంగా ల్యాండ్ మార్క్‌గా అభివృద్ధి చేశానని తెలిపారు. ఖమ్మం చరిత్ర తెలిపేలా ఖిల్లాపై రోప్‌వే ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి చెందుతుందని అన్నారు. పెరుగుతున్న అర్బన్ పాపులేషన్‌కు తగ్గట్టుగా మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆదేశించారు. ఖమ్మం నగరం పరిశుభ్రంగా విశాలమైన రహదారులు పచ్చదనంతో ఇతర నగరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. నాలాలు



పూడ్చి అక్రమ కట్టడాలు నిర్మించడం వల్లే మున్నేరుకు వరద ముంపు గండం వచ్చిందని చెప్పారు. అడవులను కొట్టడం వల్లే కోతులు జనావాసాల్లోకి వస్తున్నాయని తెలిపారు. ఖమ్మం విప్లవాల పురిటిగడ్డ అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో నైజాం రజాకార్లను తరిమి కొట్టిన జిల్లా ఖమ్మం జిల్లా అని ఉద్ఘాటించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తనకు మంత్రిగా అవకాశం ఇచ్చిన ఖమ్మం ప్రజలకు తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ తల్లి నూతన నమూనాపై సంచలన వ్యాఖ్యలు చేసిన రూపకర్తలు

**హైదరాబాద్:** తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు వ్యవహారం రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తోంది. నూతన విగ్రహ నమూనాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినప్పటి నుంచి వివాదం రాజుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి రూపాన్ని బీఆర్ఎస్ శ్రేణులు వ్యతిరేకిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన రూపం అద్భుతంగా ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తాజా నమూనా ఏమాత్రం బాగోలేదని అంటున్నారు. మరోవైపు ఈనెల 9న సచివాలయంలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు అధికారులు ఇప్పటికే భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం శనివారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కి వెళ్లి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. అయితే తెలంగాణ తల్లి నూతన విగ్రహ నమూనాపై వస్తున్న కామెంట్స్‌పై రూపకర్తలు గంగాధర్, రమణారెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా వారు ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో తెలంగాణ తల్లి రూపకర్తలు గంగాధర్, రమణారెడ్డి మాట్లాడుతూ.. " తెలంగాణ తల్లి చేయి కాంగ్రెస్ చేయి కాదు.. అభయహస్తం. చేతులు ఉన్న వాళ్లంతా కాంగ్రెస్ వాళ్లా?. సైకిల్ తొక్కుతున్న వాళ్లంతా ఒక పార్టీకి సంబంధించిన వాళ్లా?. తెలంగాణలో అనేక ప్రత్యేక పండగలు ఉన్నాయి. బతుకమ్మతోపాటు బోనాలు, సదర్, సమ్మక్క సారక్క లాంటి అనేక పండగలు తెలంగాణకి ప్రత్యేకమే.



తెలంగాణ తల్లి సాధారణ మహిళగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. పోరాట స్ఫూర్తి కనిపించేలా విగ్రహాన్ని తయారు చేయాలని ఆయన సూచించారు. దేవతలు గుడిలో ఉండాలి, తల్లి ఇంట్లో ఉండాలి. తెలంగాణ తల్లి విషయంలో కేసీఆర్, రేవంత్ ఆలోచనలు వేర్వురుగా ఉన్నాయి. తెలంగాణ తల్లి రూపం కోసం అనేక స్కెచ్‌లు తయారు చేశాం. ప్రజలు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారనే అర్థం వచ్చేలా విగ్రహాన్ని తయారు చేశాం. తెలంగాణ సమాజమంతా కొత్త తెలంగాణ తల్లి రూపాన్నే ఇష్టపడుతారు" అని చెప్పారు.

## తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

సాధ్యం అన్నారు నడ్డా. ఎన్నికలు ఎక్కడ జరిగినా బీజేపీ గెలుస్తోందన్నారు. బీజేపీ ఒంటరిగా 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని గుర్తు చేశారు. బీజేపీతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలవలేదన్నారు. ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందని నడ్డా ఎద్దేవా చేశారు. ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలం అని అన్నారు. అబద్ధపు హామీలతో కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు.

సీఎం రేవంత్‌పై షాకింగ్ కామెంట్స్..

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌పై జేపీ నడ్డా సంచలన కామెంట్స్ చేశారు. 'రేవంత్ గుర్తుపెట్టుకో.. కాంగ్రెస్ ఒక పరాన్నజీవి' అని వ్యాఖ్యానించారు. హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఏడాదిగా ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తూనే ఉందని విమర్శించారాయన. ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న ఏడాదికి రూ. 12 వేలు ఏమయ్యాయని జేపీ నడ్డా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. మాయలఫకీర్‌లా డ్రామాలాడుతున్నారంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రైతు భరోసా, రైతు కూలీలకు రూ. 12 వేలు ఇస్తామన్నారని.. అవి ఎటుపోయాయని ప్రశ్నించారు కేంద్ర మంత్రి. విద్యా భరోసా ఏది.. మహిళలకు రూ. 2,500 ఇస్తామన్నారు అది ఏది.. కళ్యాణలక్ష్మి ద్వారా రూ. లక్ష, తులం బంగారం అన్నారు.. అది ఎక్కడికి పోయింది.. అని కాంగ్రెస్ సర్కార్‌ను జేపీ నడ్డా నిలదీశారు.

## అధికారం మాత్రమే పోయింది

**హైదరాబాద్ :** ఈ ఏడాది పాలనలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మనసు విరిగిందని, మళ్లీ అధికారం కేసీఆర్‌కే దక్కుతుందని ఓ సర్వే ప్రతినిధి చెప్పినట్లు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్ ప్రివ్యూ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఇవాళ నా వద్దకు ఓ సర్వే ప్రతినిధి వచ్చి.. ఈ ఏడాది పాలన గురించి విశ్లేషణాత్మకంగా చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తే ఎలా ఉంటుందో చెప్పారు. ఆయన చెప్పిన మాట ఏంటంటే.. సహజంగా ఏ ప్రభుత్వం మీద అయినా మూడు, నాలుగేండ్ల తర్వాత కోపం వస్తది.. తెలంగాణ ప్రజలకు ఓపిక పట్టే గుణం ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏడాదిలోనే మనసు విరిగింది. కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలు చేస్తున్నారో దీన్ని తప్పకుండా కొనసాగించండి.. అధికారం కేసీఆర్‌కు దక్కుతుందని చెప్పారని కేటీఆర్ తెలిపారు.

గాంధీ భవన్ బోసిపోతోంది తెలంగాణ భవన్ నిత్యం కళకళలాడుతోంది. లగచర్ల గిరిజన ఆడబిడ్డలు అందరూ వచ్చి తమ కుటుంబ సభ్యులను జైలు నుంచి విడిపించాలని కోరారు. వారి విడుదల కోసం లీగల్ సెల్ బృందం కష్టపడి న్యాయ పోరాటం చేస్తున్నారు. గిరిజన రైతులను బయటకు తీసుకొస్తామని ధైర్యం చెప్పాను. ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్లకు కూడా ఫిర్యాదులు చేశాం. ఇక మా బకాయిలు ఇప్పించాలని మాజీ సర్పంచ్‌లు అడిగారు. ఆశా వర్కర్లు మా గురించి అసెంబ్లీలో మాట్లాడాలని కోరుతున్నారు. ఈ ఒక్కరోజే అందరూ తెలంగాణ భవన్‌కు వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారని కేటీఆర్ తెలిపారు.

సూటిగా, సుత్తి లేకుండా సామాన్యుడికి అర్థమయ్యే విధంగా నమ్మి నానబోస్తే షార్ట్ ఫిల్మ్‌లో స్పష్టంగా చెప్పారు. గుండెకు తట్టే విధంగా చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు రగిలిపోతున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను లేవనెత్తుతాం. ప్రజల తరఫున ప్రభుత్వంపై తప్పకుండా పోరాటం చేస్తాం. మనకు అధికారం మాత్రమే పోయింది.. పోరాట యావ, చేవ పోలేదు. ప్రజల్లో అభిమానం ఏ మాత్రం తగ్గలేదు.. పెరిగింది అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులకు 41 సిఆర్పిసిని వర్తింపచెయవద్దు



రాయపోల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి

జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు డిబిఎఫ్ విన్నపం ఎస్సీ,ఎస్టిల ప్రత్యేక రక్షణ చట్టమైన ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం 1989,సవరణల చట్టం (2015). కేసులలో 41 సిఆర్పిసి ని వర్తింప చేయవద్దని, ఎస్సీ ఎస్టీ ల పై అత్యాచారాలకు,దాడులకు పాల్పడుతున్న నిందితులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులలో పోలీసులు స్టేషను బెయిల్ ఇవ్వ వదవద్దని జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యకు దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్ )విన్నవించినది. శనివారంనాడు జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ అంతర్ సింగ్ ఆర్యను డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పనల బృందం కలిసి వినతిపత్రం సమర్పించింది.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు పై చర్చించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఎస్టీ లపై దాడులు పెరిగిపోతున్నాయని,తెలుగు రాష్ట్రాలలో పర్యటించాలని కొరగా ఫిబ్రవరి రెండవ వారంలో పర్యటిస్తానని హమి ఇచ్చారు.41 సిఆర్పిసి పేరుతో ఎస్సీ ఎస్టీ ల పై దాడి చేస్తున్న నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వకుండా చర్యలు చెపడుతామని హమి ఇచ్చినట్లు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు.అనేక పోరాటాల ఫలితంగా ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సాధించుకొవడం జరిగిందని, ఎస్సీ ఎస్టీ ల కు ప్రత్యేక రక్షణ చట్టంగా కొనసాగుతుంది. కాని ఎస్సీ ఎస్టీ ల ప్రత్యేక రక్షణ చట్టానికి సైతం సిఆర్పిసి ని వర్తింప చేస్తుండటం తో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం స్ఫూర్తి ని దెబ్బతీస్తున్నారని శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని పాటించే పోలీసులకు 41 సిఆర్పిసి ఒక సాకుగా మారిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో నిందితులకు 41 సిఆర్పిసి పేరుతో స్టేషను బెయిల్ ఇస్తుండటంతో ఎస్సీ ఎస్టీ ల పై మరిన్ని దాడులు పెరుగుతు న్నాయన్నారు. గతంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం అంటె భయంతో ఎస్సీ ఎస్టీ ల పై దాడులు చెయడానికి వెనుకంజ వెసెవారన్నారు.. కొర్టులు సైతం ముందస్తు బెయిల్ ఇవ్వని ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసులలో నిందితులకు నేడు స్టేషను బెయిల్ ఇస్తుండటంతో నిందితులకు భయం లేకుండా పోయిందని,దీని తో మరిన్ని దాడులు పెరుగుతున్నాయన్నారు.అంతేకాకుండా 41 సిఆర్పిసి పోలీసులకు వరంగా మారిందని, నిందితుల లకు స్టేషను బెయిల్ ఇస్తూ వేల రూపాయలను సొమ్ము చెసుకుంటున్నారన్నారు. గృహ హింస కేసులో 7 సంవత్సారాల శిక్ష పడె కేసులకు సుప్రిం కోర్టు అరెస్టు చేయకుండా స్టేషన్ బెయిల్ ఇవ్వ వచ్చున్న ఆదేశాలను ఎస్సీ ఎస్టీ లకు ప్రత్యేక రక్షణ చట్టమైన ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కేసులలో 41 సిఆర్పిసి ని వర్తింప చెస్తూ ,నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వడం ఎస్సీ ఎస్టీ ల ప్రత్యేక చట్టం స్ఫూర్తి ని నీరు గార్చడమేనన్నారు.కనుక ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులలో నిందితులకు స్టేషను బెయిల్ ఇవ్వకుండా సుప్రిం కొర్టులో పిటిషన్ వేయాలని కొరుతున్నామన్నారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ ల పై రోజు రోజుకు పెరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక టాస్కఫోర్స్ కమిటి ని వెసి అత్యాచారాలను ఆరికట్టాలని, నిందితులకు శిక్షలు పడె విధంగా పకడ్బందిగా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేసారు.దాడులకు గురవుతున్న బాధితులకు న్యాయం చెసె విధంగా చట్ట ప్రకారం తక్షణ,సహాయం, నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని ,సక్రమంగా.ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలు చేయాలని అయా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని జాతీయ కేంద్ర సామాజిక న్యాయ మంత్రి ,జాతీయ ఎస్సీ, ఎస్టి కమిషన్ ను కొరామని శంకర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం చెపడుతామని శంకర్ హెచ్చరించారు.

# కనులపండువగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం



చేర్యాల ప్రజాజ్యోతి :

సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా లోకకల్యాణం కోసం పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.. శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల- ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని కనుల పండుగ నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవార్లకి మాంగళ్యధారణ చేసి.. ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా కల్యాణం జరిపితే సకల శుభాలు సిద్ధించడంతో పాటు సంతాన ప్రాప్తి కలుగుతుందని అర్చకులు వివరించారు. సాయంత్రం స్వామికి పట్టాభిషేకం నిర్వహించి నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులతో ఆలయ ప్రాకారోత్సవం నిర్వహించారు. అంతకుముందు స్వామివార్ల మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు, ఆలయ ఆవరణలో పలు హోమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున స్వీకరించారు..ఈ కళ్యాణోత్సవంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# రేగోడ్ సంక్రాంతిదకి పూర్తిస్థాయిలో పథకాలు అమలు

-మాజీ కోఆప్షన్ చోటు మియా

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయపథం లో నడిపిస్తుందని, నిరుపేదలకు సైతం సంక్షేమ పథకాలు నిరుపేదలకు సైతం అందే విధంగా పగడ్బందీగా అమలు చేసేందుకు అమలు చేసేందుకు అన్ని విధాల ప్రయత్నం చేస్తుందని, ఈ సంక్రాంతికి పూర్తిస్థాయిలో రైతుబంధు, ఇతర పథకాలను సైతం అమలు చేస్తుందని కో ఆప్షన్ చోటు మియా అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రజా విజయోత్సవ సంబరాల్లో భాగంగా జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు రేగోడు మండల కేంద్రంతో పాటు దోసపల్లి, కొండాపూర్, గ్రామాల్లో ప్రజా పాలన విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సారధి కళాకారుల చేత మాట, పాట ద్వారా 6 గ్యారంటీల సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు లతీఫ్, ఎల్లాజ్ గౌడ్, శేఖర్, శంకర్, కళాకారు బృందం సభ్యులు సిద్దులు, రామారావు, ఎల్లయ్య, కృష్ణ, దేవదాస్, శేఖర్, విజయలక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ఆద్య కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు




చేర్యాల ప్రజాజ్యోతి :

ప్రతి ఒక్కరూ కండ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ స్వరూప రాణి అన్నారు. ప్రజా పాలన విజయోత్సల భాగంగా శనివారం చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో 85 మంది మున్సిపల్ కార్మికులకు సిద్దిపేట ఆద్య కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ మాధవి కార్మికులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికులకు ఆద్య ఆస్పత్రి వారు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహి ఒచడం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజులలో కార్మికులకు అవసరమైతే ఉచితంగా ఆపరేషన్ చేయటం కూడా ఆధ్యా కంటి హాస్పిటల్ వారు ప్రకటించినారని, కార్మికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్ముందు ఆద్య ఆస్పత్రి ఇలాగే తమకు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ప్రభాకర్, కృష్ణ, ఆఫీస్ సిబ్బంది, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపి బర్త్ డే సంతోష్ అన్న



మర్కూక్ డిసెంబర్ 07(ప్రజాజ్యోతి )

రాజాసభ్యుడు మాజీ ఎంపీ జోగిని సంతోష్ కుమార్ జన్మదిన సందర్భంగా పాములపర్తి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి శనివారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో తనను కలిసి పుష్ప గుచంఇచ్చి సాలువ కాపీ ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07

శివ్వంపేట మండల కేంద్రంలోని రాములవారి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామిలకు ఇబ్బంది కలగకుండా బాత్రూల నిర్మాణానికి ,పైకప్పు రేకుల కోసం మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 75000 వేల రూపాయలు అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ముద్దగల లక్ష్మీ నరసయ్య,పత్రాల త్రినేష్ గౌడ్, వంజరి కొండల్, పంబాల సంతోష్, బాసంపల్లి సుదర్శన్ గౌడ్, పివిజ్ఞ యువసేన సభ్యులు అయ్యప్ప స్వామిలు, తదితరులు ఉన్నారు,

# దుబ్బాకను రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి. సీపీఎం

సిద్దిపేట (దుబ్బాక) ప్రజాజ్యోతి:

జిల్లాలోని దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు, ప్రజాప్రతినిధులు రాజకీయాలకతీతంగా పోరాటాలు నిర్వహిస్తున్నారని దుబ్బాక లో ఏర్పాటు చేసిన సీపీఎం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సీపీఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ప్రజల అవసరాల నిమిత్తం, రెవిన్యూ డివిజన్ గా వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని, ప్రజలకు సౌకర్యాలు మెరుగు కావాలన్నా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు తప్పనిసరి అవసరంగా ఉన్నదని తెలిపారు. ప్రజలు పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భాల్లో ఎన్నికల సందర్భంగా గెలిచిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దుబ్బాకను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని, ఏర్పాటు చేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందని కానీ సంవత్సరం గడుస్తున్నా దుబ్బాక రెవెన్యూ డివిజన్ పై కనీసం ఎక్కడ కూడా మాట్లాడుతున్న సందర్భం లేదని విమర్శించారు. శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తుత ఎమ్మెల్యే ఈ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం అసెంబ్లీలో మాట్లాడాలని డిమాండ్ చేశారు. బిజెపి నుండి గెలిచిన ఎంపీ రఘునందన్ రావు కూడా దుబ్బాక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చే విధంగా లేఖలు రాయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని విమర్శించారు.ఇచ్చిన హామీ ప్రకారం,దుబ్బాకను వెంటనే ప్రజల ఆకాంక్ష మేరకు రెవిన్యూ డివిజన్




గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దుబ్బాక ప్రాంతం సుమారు అన్ని మండలాలు కలుపుకుంటే 2 లక్షల వరకు జనాభా ఉన్నదని ఈ జనాభా రిత్యా దుబ్బాక ప్రాంతం రెవెన్యూ డివిజన్ కోసం ప్రభుత్వం తప్పకుండా ఏర్పాటుకు దిశగా పనిచేయాలని ఈ రెవెన్యూ డివిజన్ సాధన కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నామని రెవెన్యూ డివిజన్ సాధించేవరకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు ఈ పోరాటంలో రాజకీయాల కతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు అన్నీ కూడా కలిసి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాలస్వామి, జి.భాస్కర్ ,దుబ్బాక మండల కార్యదర్శి సింగిరెడ్డి నవీన , దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్ ,అక్బర్ పేట భూంపల్లి మండల కార్యదర్శి ఎల్లయ్య పార్టీ నాయకులు ఎండి సాదిక్,ఎండీ .సాజిద్, కనకయ్య ,లక్ష్మీనారాయణ ,శ్రీనివాస్, మల్లికార్జున్, మెరుగు రాజు, ఎల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అపూర్వ విజయాలు సాధించిన ప్రభుత్వం

సిద్దిపేట(ప్రజాజ్యోతి) ప్రజాజ్యోతి :

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాభినందనలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాదితో అపూర్వ విజయాలను సాధించిందని తెలియజేశారు. 25 లక్షల మంది రైతులకు 21000 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. నిరుద్యోగుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాదిలోనే 55143 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి దేశంలోని ఒక సంవత్సరంలో అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రంగా చరిత్ర సృష్టించి నిరుద్యోగుల ఆశయాలు నెరవేర్చిందని తెలియజేశారు. రాష్ట్రంలో పది లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నది తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తూ ఐదు లక్షల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల కు పెంచిందని అలాగే సీఎంఆర్ఎఫ్ ఫండ్ ద్వారా తొలి ఏడాది 839 కోట్లు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వం దక్కుతుందని తెలిపారు. అలాగే ప్రతి పేద కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను ఇస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలోని మహిళలందరూ యాడాదికాలంగా బస్సులో ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి




39వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలను, మోడల్ స్కూల్ లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్న ఘనత ఈ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ, విద్య, వైద్య అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మేలు చేసే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ఉంటే ఒకవైపు బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, ఖాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ పెరిక మధు, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా మీడియా కమ్యూనికేషన్ కో కన్వీనర్ షేర్ పల్లి తరుణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ నరేష్, బాల్తే వెంకటేశం,కూతురి చందు, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఏనగంటి చంద్రం, కడవెరుగు నగేష్, గుర్రాల మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత మ్యాకల కనకయ్య ముదిరాజ్

మర్కుక్ డిసెంబర్ 07(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం పెద్ద బోయిని పోచయ్య రోడ్డు ప్రమాదం కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు పెద్ద బోయిని ఎల్లం నారని మదరి చెక్కలి నర్సింలు మహేష్ వున్నారు.



# అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డగా వేల్పుగొండ పాఠశాల



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే పాఠశాలలో కొందరు ఆకతాయిలకు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల పర్మిట్ రూమ్ గా తయారవుతున్నాయి. బయట ఎక్కడో కూర్చొని తాగితే బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే పోలీసులు కేసులు పెడతారని ఆలోచనతో పాఠశాలనే మద్యం తాగడానికి ఆవాసాలుగా చేసుకుంటున్నారు. విద్యాలయాలు దేవాలయాలతో సమానం అని మర్చిపోతూ పాఠశాలనే, స్మోకింగ్ స్పాట్‌లుగా మార్చేస్తూనారు. గతంలో గుర్తుతెలియని దుండగులు పాఠశాల కిటికీలు, దర్వాజాలు, బల్లలను విరగ్గొట్టి సౌండ్ బాక్సులు, ఆంప్లీఫేయర్, కంప్యూటర్లు, దొంగతనం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా చేస్తున్నారు. విద్య కోసం కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం వాటిని సంరక్షించేందుకు వాచ్‌మెన్‌లను మాత్రం నియమించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారనే కనీస ఆలోచన చేయకుండా పాఠశాల ఆవరణలో సిగరెట్లు, మద్యం తాగడం చేస్తు ఆకతాయిలు జల్సాలు చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.

# దయాలసిస్ మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



రేగోడ్ :

చౌదర్పల్లి గ్రామానికి చెందిన భోయిని దుర్గయ్య గత కొంతకాలంగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం మరణించాడు. బోయిని దుర్గయ్య నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందే సమయంలో సైతం మంత్రి దామోదర్ రాజనర్సింహా పూర్తి సహాయ సహకారాలు అందించారని, అయినప్పటికీ తన శరీరం దయాలసిస్ కి సహకరించలేక పోయిందని గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బోయిని దుర్గయ్య కు భార్య, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. తన వంతు సహాయంగా మృతు కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ కృష్ణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పార్టీలకు అతీతంగా తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. మృతుని కుటుంబానికి రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని మాజీ కోఆప్షన్ చోటు మియా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఫాజిల్ తెలిపారు. . ఈ కార్యక్రమంలో యువ నాయకులు సురేందర్, దేవేందర్, పెద్దలు మంద విఠల్, వెంకట్ గౌడ్, మంద సాయిలు, మంద రాములు, గడీల విట్టల్ తదితరులు ఉన్నారు.

# సిద్దిపేట లో అర్ధాంతరంగా ఆగిన పనులపై అసెంబ్లీ లో ప్రశ్నిస్తా

- ఏడాది లో అభివృద్ధి ఏడారి గా సిద్దిపేట
- నాడు ప్రగతి నివేదన...నేడు ప్రగతి ఆవేదన సిద్దిపేట గా మారింది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట ప్రజాజ్యోతి :

పదేళ్లలో పరుగులు పెట్టిన సిద్దిపేట ఏడాది లో అభివృద్ధి ఏడారి గా మారిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడ్డారు..శనివారం హైదరాబాద్ లోని తన నివాసం లో కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు పైస రామకృష్ణ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి అధికారం లో వచ్చిన కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ప్రజలపై కక్ష సాదిస్తుందని, ప్రగతి పరుగులు పెట్టిన సిద్దిపేట ప్రగతి నివేదన నాటి మాట అయితే ప్రగతి ఆవేదన గా మార్చిందన్నారు.. గత కెసిఆర్ బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో మంజూరు అయిన పనులు రద్దు చేయడం, మధ్యలో పనులు ఆపడం సిద్దిపేట ప్రజల పట్ల కక్ష సాదించడం ఎందుకు అని ప్రశ్నించారు. శిల్పారామం. రంగనాయక సాగర్ టూరిజం, ఆసుపత్రి, రోడ్లు ఇతర ఎన్నో పనులు అర్ధాంతరంగా అపారు.అన్నారు కొత్తవి ఇవ్వక పాగ పాతవి ఆపడం ఎంత వరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేసారు.. ఇదేనా ని ఏడాది పాలనఇదేనా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన.. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కి ప్రజా ప్రయోజనాలు పట్టవా... ఏడాది లో సిద్దిపేట కు ఒక్క మంచి పని చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలి... రద్దు చేసిన పనుల పై మీ వైఖరి ఏంటో చెప్పాలి.. నిధులు రాక.. పనులు కాక సిద్దిపేటను అభివృద్ధి నోచుకోక ప్రజల పై ఎందుకు ఇంత కక్ష సిద్దిపేట కాంగ్రెస్ నాయకులు ఎందుకు నోరు మెదపరని మండిపడ్డారు.సిద్దిపేట ప్రజల కొరకు అభివృద్ధి పనులు జరిగే వరకు పోరాటం చేస్తా ఎల్లుండి నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నిస్తా అన్నారు అభివృద్ధి కొనసాగించే వరకు, రద్దు చేసిన పనులు ప్రారంభం అయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టనన్నారు. సిద్దిపేట ప్రజలకు కెసిఆర్ ప్రభుత్వం.. హరీష్ రావు విలువ తెలిసి వచ్చింది. ఎలా ఉన్న సిద్దిపేట ఎలా అయిందని అభివృద్ధి కి కేరాఫ్ అడ్రస్ గా మారిన సిద్దిపేట అభివృద్ధి అతకెక్కిందని ఆవేదన వ్యక్తం చేసిన పైస రామకృష్ణ సిద్దిపేట ప్రజల మనసుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం, హరీష్ రావు విలువ తెలిసి వచ్చిందని అన్నారు.సిద్దిపేట ప్రజలు ఎంతో ఆవేదన లో ఉన్నారన్నారు.కష్టం అయిన నష్టం అయిన బి ఆర్ ఎస్ పార్టీ తోనే హరీష్ రావు తోనే ఉంటానని. మళ్ళీ సిద్దిపేట అభివృద్ధి జరగాలి కొనసాగాలి అంటే బిఆర్ ఎస్ ప్రభుత్వం రావాలి హరీష్ రావు మంత్రి కావాలని వారు నినదించారు.

# సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి.

- మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్




టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)

బంజారా సేవాలాల్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్ , మెదక్ జిల్లా ఉమ్మడి బంజారా సేవాలాల్ సంఘ సమాచార కార్యదర్శి రాజు నాయక్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సంత్ శ్రీ సేవలాల్ మహారాజ్ జన్మించి ఫిబ్రవరి 15 నాటికి 286 సంవత్సరాలు అవుతుంది.కావున ఈ మహాత్ముని జయంతిని పురస్కరించుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ఫిబ్రవరి 15వ తేదీన సెలవు ప్రకటించాలన్నారు. భారత దేశంలో 15 కోట్ల పై చిలుకు గిరిజన లంబాడా భారతీయులు ఉన్నారని చెప్పారు.పూజించబడే సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీన సెలువుదినం ప్రకటించాలని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశ స్వతంత్రం కోసం మొగులాయిల తో పోరాడి ధర్మం కోసం గిరిజన లంబాడా జాతి కోసం తన యావత్ జీవితాన్ని అంకితం చేసిన మహనుభావులు సేవలాల్ మహారాజ్ తన దగ్గర ఉన్నటువంటి 3755 ఆవులను మేపుతూ హైదరాబాద్ సంస్థానంలో బంజారాహిల్స్ లకిడికాపూల్ మహారాజ్ గంజ్ వంటి ప్రాంతాన్ని పరిపాలించి అక్కడ ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా తన లంబాడా గిరిజన జాతి కోసం పనిచేసిన మహనుభావులు అని అన్నారు. అదేవిధంగా గోల్కొండ కోటలో ఉన్నటువంటి తొమ్మిదో దర్వాజా పేరు బంజారా దర్వాజా అని పిలువబడే ఆ దర్వాజా సేవాలాల్ మహారాజ్ చేసిన కృషి ఫలితమే సేవలాల్ మహారాజ్ తన జాతి ధర్మం కోసం జీవితాన్ని అంకితం చేయడం జరిగిందని తెలిపారు. కనుక వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 15 నాడు సేవలాల్ మహారాజ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సెలువు దినంగా ప్రకటించాలి ఏలాంటి ఆప్షనల్ హాలిడే కాకుండా సెలవు దినమే ఉండాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గిరిజన లంబాడా నాయకులంతా ఉద్యమాలు నిర్వహించి సెలవు దినం కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గిరిజన లంబాడా నాయకులు రవీందర్ నాయక్ ,లక్ష్మణ్ చౌహాన్, రెడ్య నాయక్ , లంబాడా గిరిజన సంఘం ఉపాధ్యక్షులు సురేష్, విఠల్ నాయక్, సురేష్ నాయక్,దాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల పోలీస్ ఔట్ పోస్ట్ ప్రారంభం మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్

పాపన్నపేట,డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):

ఆస్తి కన్నా ప్రాణం ముఖ్యమని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. భక్తులు వనదుర్గా ప్రాజెక్ట్,మంజీర నీరు ప్రవహించే ప్రాంతాలలో జాగ్రత్తగా ఉండాలన్నారు. శనివారం ఏడుపాయల (నాగ్సాన్ పల్లి) వనదుర్గమ్మ ఆలయ సమీపన పోలీస్ ఔట్ పోస్టును ఎస్పీ పున:ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.నీటి ప్రమాదాల నివారణపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టగా అప్పటి నుంచి ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు.కాగా ఒక ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్,ఇద్దరు మహిళా కానిస్టేబులతో పాటు పోలీసు సిబ్బంది వనదుర్గా క్షేత్రంలో అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షిస్తారని అన్నారు.ఆపద సమయంలో దగ్గరలో ఉన్నా కొల్చారం పోలీస్ స్టేషన్ సిబ్బంది సైతం ఇక్కడ అందుబాటులో ఉంటారని తెలిపారు.మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.అనునిత్యం నీటి వద్ద బోటింగ్,గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటే బాగుండేదని అన్నారు.ఆలయ పరిసర ప్రాంతాలలో విద్యుత్ దీపాలు,సీసీ కెమెరాలు సక్రమంగా ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత ఆలయ ఈఓ పై ఉందన్నారు.ఈసందర్భంగా మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్,రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి,పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,ఏఎస్ఐ సంగన్న,కొల్చారం ఎస్ఐ గౌస్,ఏడుపాయల ఆలయ ఈవో చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విజ్ఞానవంతులుగా సమాజంలో మంచి పేరు తెచ్చుకోండి.

- అల్లాదుర్గం సర్కిల్ సీఐ రేణుక




అల్లాదుర్గం డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)

అల్లాదుర్గం. విజ్ఞానవంతులుగా సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుక విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాల వ్యతిరేక పై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే, అధ్యాపకులు జ్ఞానాన్ని ప్రసాదిస్తారని, ప్రతి విద్యార్థి చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉత్తమ విద్య అభ్యసించాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థినిలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్య ద్వారానే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, మత్తు పదార్థాల బారిన పడరాదని, సైబర్ నేరాల, సమాజంలో జరుగుతున్న మోసాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, చిన్న చిన్న తప్పిదాలకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోరాదని, మంచి నడవడికతో ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ రెడ్డి, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నర్సింహారెడ్డి, అధ్యాపకులు శ్యామ్ రావు .రవికుమార్. శివకుమార్ .రవీందర్. ప్రవీణ్. గీత. శ్రీకాంత్. సిబ్బంది జ్ఞానేశ్వర్ అరుంధతి తో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన పులిమామిడి నవీన్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07

శివ్వంపేట మండలం చండి గ్రామానికి చెందిన నిజ్జని చంద్రయ్య అనారోగ్యముతో మరణించిన విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా వారి కుటుంబాన్ని పరామర్శించి తన సొంత నిధులనుండి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది,అలాగే అదే గ్రామానికి చెందిన నిజ్జని శ్రీకాంత్ ప్రమాదానికి గురయ్యాడని అని తెలుసుకుని వారి కుటుంబాన్ని కలిసి వారికి 5000 రూపాయలు హాస్పిటల్ ఖర్చులకు అందించడం జరిగింది.వారి వెంట మండల సీనియర్ నాయకులు నారగౌడ్, చండి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటరెడ్డి, బల్వంత రెడ్డి, సతీష్ గౌడ్,ఈసారపు రాజు గౌడ్,శ్రీనివాస్ గౌడ్, భూపాల్ రెడ్డి, బసనగారి కరుణాకర్, రఘుపతి గౌడ్, వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# భారీగా రేషన్ బియ్యం పట్టివేత నర్సాపూర్లో రేషన్ బియ్యం కలాకలం





**-మూడు పూలు ఆరు కాయలుగా రేషన్ దందా**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ఒకచోట నిల్వ ఉంచుకొని ఇతర ప్రాంతాలకు రేషన్ బియ్యంనీ అక్రమంగా తరలిస్తూ వ్యాపారాన్ని తమదైన రీతిలో మూడు పూలు ఆరు కాయలుగా వ్యాపారం సాగిస్తున్నారు.నర్సాపూర్ లో రేషన్ బియ్యం శనివారం కలాకలం రేపింది.పట్టణంలోని పెద్దమ్మ కాలనీలో భువనగిరి ప్రాంతానికి చెందిన కొందరు వ్యాపారులు నర్సాపూర్ లో స్థావరం ఏర్పాటు చేసుకుని అక్రమ దందాను తమదైన రీతిలో నిలకడ లేకుండా యదేచ్చగా దంద కొనసాగిస్తున్నారు.శనివారం నర్సాపూర్ నుండి వేరొక ప్రాంతానికి తరలించేందుకు సిద్ధంగా ఉన్న వాహనాన్ని స్థానికులు గుర్తించి నర్సాపూర్ తాసిల్దార్ కి సమాచారం అందించారు.తక్షణమే రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫైజల్ మోకాపైకి చేరుకొని వాహనాన్ని అదుపులోకి తీసుకొని, 10 క్వింటల్లా రేషన్ బియ్యాన్ని స్వాధీన పరచుకున్నారు. అనంతరం ఆర్ఐ పంచనామ నిర్వహించి వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తరలించారు. తహసిల్దార్ వివరణ తాసిల్దార్ శ్రీనివాస్ వివరణ కోరగా పిడిఎస్ బియ్యం అక్రమ తరలింపుకు సిద్ధంగా ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ఐని మోకపైకి పంపించి వాహనాన్ని ,10 క్వింటల్లా రేషన్ బియ్యం స్వాధీనం పరచుకోవడం జరిగింది. పట్టుబడిన రేషన్ బియ్యం వ్యాపారి భువనగిరి ప్రాంతానికి చెందిన భాస్కర్ గా తెలిపారు. పేదలకు ఉచితంగా అందించే రేషన్ బియ్యాన్ని కొందరు అక్రమార్కులు వ్యాపారం చేస్తున్నారు. గ్రామాలలో రేషన్ బియ్యం లబ్ధిదారులకు మాత్రమే చెందాలి. ఇట్టి బియ్యాన్ని వ్యాపారులకు అమ్మిన కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

**-గత ప్రభుత్వం అభివృద్ధి గురించి పట్టించుకోలేదు**
**-ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

నారాయణఖేడ్:

సిద్దిపేట ఒక కన్ను నారాయణఖేడ్ ప్రాంతం ఒక కన్ను అని చెప్పి ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో పట్టించుకోని పాపాన పోలేదని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పట్టణంలోని టి యు ఐ ఎఫ్ డి సి ద్వారా 20 కోట్ల రూపాయల నిధులతో 15 వ వార్డులో(నెహ్రూనగర్ కాలనిలో) నూతన సీసీ రోడ్లకు మరియు సీసీ మురికి కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ మరియు ఎమ్మెల్యే. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం సిద్దిపేట ఒక కన్ను మరియు నారాయణఖేడ్ ప్రాంతం ఒక కన్ను అని ఆనాడు చెప్పిన మాజీ మంత్రి హరీష్ రావు నారాయణఖేడ్ ప్రాంతాన్ని మాత్రం అభివృద్ధిలో ఏమి చేయలేదు అన్నారు. ఉన్న నిధులన్నీ సిద్దిపేట తీసుకెళ్లి వారి ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు తప్ప ఇతర ప్రాంతాల వారు ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. సింగూర్ లో ఉన్న నీళ్లు మాత్రం దోచుకెళ్లి వారి ప్రాంతాల్లో మాత్రం సస్యశ్యామలం చేసుకోనరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం ప్రజాపాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని రైతులందరికీ రుణమాఫీ చేశామని ఇంకా మిగిలిన రైతులందరికీ కూడా రుణమాఫీ చేస్తామని వారు అన్నారు. ప్రతిపక్షాలకు



పని లేకపోవడంతో వారికి నోటికొచ్చినట్టు ఇష్టం ఉన్నట్లు మాట్లాడుతున్నారని ఇది సరైన సంస్కారం కాదని హితవు పలికారు పలికారు , ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ప్రతిరోజు ప్రభుత్వానిపైన బురదజలడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సలహాలు సూచలిస్తే స్వీకరిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కర్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు వివేకానంద, రాజేష్, మాజిద్, నర్సింలు, హన్మండ్లు,సద్దాం, రామకృష్ణ, కౌన్సిలర్లు, తహేర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు పండరి రెడ్డి, ముంతాజ్ సెట్,సత్యనారాయణ సెట్,యాదవ రెడ్డి మాజీ సర్పంచ్,అశోక్ రెడ్డి pacs ఛైర్మెన్,కట్టకింద సంజీవ రెడ్డి, షారుఖాన్, సుబుర్, ఫాయాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ టి సి కార్గో డోర్ డెలివరీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి..

**-నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం..**

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

తెలంగాణ ప్రభుత్వ సూచనల మేరకు జంట నగరాల్లో ఆర్టీసీ కార్గో ఇంటింటి డోర్ డెలివరీ సేవలు ప్రారంభం అయ్యాయాని నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం అన్నారు. నేడు మొదటి బుకింగ్ ను పెద్ద శంకరం పేట కు చెందిన ప్రముఖ శ్రీ గుడిచంద్రశేఖర్ పంతులు పంపినటువంటి పార్సెల్ ను బుక్ చేసి నల్లకుంట లోని చిదిరే విజయ్ కుమార్ శర్మ కి డోర్ డెలివరి కి పంపినట్లు స్థానికి ఆర్టీసీ కార్గో ఉద్యోగి శ్రీ వైద్యనాత్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వైద్య నాథ్ గారు మాట్లాడుతూ పెద్ద శంకరం పేట మండల ప్రజలు ఆర్ టి సి కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# రామాలయం గుడి అభివృద్ధికి విరాళం అందజేసిన పులిమామిడి నవీన్ గుప్తా



శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07

శివ్వంపేట మండల కేంద్రంలో గల రామాలయం గుడి అభివృద్ధి పనులకు విరాళం అందజేసిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం రామాలయం గుడి ఆవరణలో బాత్రూమ్స్, వాటి పైకప్పు స్లాబ్ కోసం 50,000 రూపాయలు విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్, అయ్యప్ప స్వాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పివిజ్ఞి యువసేన సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళ మృతి

పాపన్నపేట, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):

మతిస్థిమితం సరిగా లేని మహిళ మృతి చెందిన సంఘటన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయలలో చోటు చేసుకుంది.ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.హైదరాబాద్ బాలానగర్ కు చెందిన పలారం నాగమ్మ (41) గత కొన్ని రోజులుగా మతిస్థిమతం కోల్పోయి అటు ఇటు తిరిగేది.ఈక్రమంలో ఈ నెల 1న ఇంటి నుండి బయటకు వెళ్ళింది.అలా ఏడుపాయల ఆలయం వద్దకు వచ్చింది.వనదుర్గా ప్రాజెక్టు సమీపాన ఉన్న మెట్లపై ఫిట్స్ రావడంతో శుక్రవారం మృతి చెందింది.ఈశుక్రవారం సాయంత్రం అటుగా వెళ్లిన స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.ఆధారాలను బట్టి మృతి చెందింది నాగమ్మగా గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు.మృతురాలి కూతురు భూమిక ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# యదేచ్చగా అక్రమ మట్టి తవ్వకాలు

**- రంగంలోకి దిగిన రెవెన్యూ,పోలీసులు**
**- ఒక హిటాచి మూడు టిప్పర్లు సీజ్**

నర్సాపూర్ వెల్దుర్తి(ప్రజాజ్యోతి)



ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్చగా అక్రమ మట్టి తవ్వకాలు మండలంలో జోరుగా సాగుతున్నాయని ఆరోపణలు వెలువడు తున్నాయి. రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు అక్రమార్కుల ఆట కట్టించేందుకు మోకాపైకి వెళ్లి ఒక హిటాచి,మూడు టిప్పర్లను అదుపులోకి తీసుకొని సీజ్ చేశారు.మాసాయిపేట మండలం బొమ్మరం హల్దీ వాగు శివారు నుండి గత వారం రోజులుగా అక్రమంగా హిటాచి సహాయంతో మూడు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు.అక్రమ మట్టి రవాణాను అడ్డుకునేందుకు గ్రామస్తులు ప్రయత్నించగా వారిపై దాడికి పాల్పడ్డారని మాజీ ఉప సర్పంచ్ శంకర్ తెలిపారు. విషయమై పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. ఒకే నెంబర్ తో రెండు వాహనాలు నడుపుతున్నారని పోలీసులు తెలిపారు. దీంతో వాహనాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణ తల్లి ఆవిష్కరణకు రండి

-మాజీ సిఎం కు ఆహ్వాన పత్రిక అందించిన మంత్రి పొన్నం ప్రభాకర్



మర్కూక్ డిసెంబర్ 07(ప్రజాజ్యోతి )

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవెల్లి లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోమూడు రోజులపాటు జరుగుతున్న ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు హర్కార వేణుగోపాల్ కలిసి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో మాజీ సీఎం కెసిఆర్ కు తొమ్మిదో తేదీన రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆహ్వానించినారు.

## పట్టపగలే నిలువు దోపిడి...!

-ప్రభుత్వ భూమిలో.. మట్టిని దోచేస్తున్న దళారులు




కోహెడ డిసెంబర్.07 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా... కోహెడ మండలం బస్వాపూర్ లోని ప్రభుత్వ భూమిలో ఇష్టానుసారంగా మట్టినీ ఖబ్జా చేసి, అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న దళారులు. మట్టి తవ్వకాలు గమనించిన స్థానికులు.. తహసిల్దార్ కి సమాచారం అందించగా అనుమతులు ఇవ్వలేదని, తెలుపడంతో.. 100 కి కాల్ చేసి.. పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు, రెవెన్యూ అధికారులు చేరుకొని టిప్పర్ ను స్వాధీన పరుచుకొన్నారు.

## 14 వ వార్డులో పారిశుధ్య పనులు పరిశీలించిన కౌన్సిలర్

పరిగి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):

పరిగి మున్సిపల్ పరిధిలోని 14 వ వార్డులో శనివారం చేపట్టిన పారిశుధ్య పనులను వార్డ్ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య తో కలిసి పరిశీలించారు. వార్డులో ప్రజలకు రోగాలు రాకుండా డ్రైనేజీ శుభ్రం తోపాటు చెత్త చెదారం లేకుండా ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తాహేర్ మాట్లాడుతూ వార్డులో పారిశుధ్యం తోపాటు ఎటువంటి సమస్య వున్న తక్షణమే స్పందించి చర్యలు తీసుకునే విధంగా ఎల్లప్పుడు అందుబాటులో వుంటానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది, కాలని వాసులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం స్వచ్ఛంద సంస్థల కృషి

-నెట్ డాటా సాఫ్ట్వేర్ సంస్థ డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్

నారాయణఖేడ్:

ప్రభుత్వ బడుల్లోనే చదివి ప్రస్తుత సమాజంలో అధికారులు నాయకులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని అలాంటి ప్రభుత్వ బడులు పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం స్వచ్ఛంద సంస్థలు మరింత కృషి చేయాలని నెట్ డాటా సాఫ్ట్వేర్ సంస్థ డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ అన్నారు.. శనివారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ ర్యాకల్, సంజీవన్ రావ్ పేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించుటకు గాను స్కూల్ బ్యాక్ కిట్స్ ను ( స్కూల్ బ్యాగు ఐదు నోట్ పుస్తకాలు డిక్షనరీ జామెట్రీ బాక్స్ తదితర విద్యాసామాగ్రి ) అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాలలో గత పది సంవత్సరాల నుండి చంద్రశేఖర్ ఆచార్యతో కలిసి కంప్యూటర్స్, స్కూల్ బ్యాగ్స్, వీల్ చైర్స్ తదితర సామాగ్రిని అందించడంతో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించామనిఅన్నారు. ఈ ప్రాంతంలో ప్రతి నెల ఇద్దరూ అనాథ కుటుంబాలకు నిత్యవసర వస్తువులను అందిస్తున్నమన్నారు. విద్యార్థుల



విద్యాభివృద్ధి కోసం మౌలిక వసతుల సదుపాయాల కోసం సాఫ్ట్వేర్ సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థల ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు . రాబోవు రోజుల్లో తమ సాఫ్ట్వేర్ సంస్థ నుండి తగిన సహకారం ఈ ప్రాంత విద్యార్థులకు అందిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త చంద్రశేఖర్ ఆచార్య ,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేందర్, గోపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

-కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా

శివ్వంపేట ప్రజాజ్యోతి డిసెంబర్ 07

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలలో సన్న రకం వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు ఇస్తానని చెప్పిన మాటకు కట్టుబడి,ఈ వర్షాకాలం రైతులు పండించిన సన్న రకం వడ్లకు క్వింటాలుకు అదనంగా 500 రూపాయల చొప్పున అందిస్తున్న ప్రజా ప్రభుత్వం,కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వమని శివ్వంపేట మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవిన్ గుప్తా అన్నారు,శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ కి కృతజ్ఞతలు తెలిపారు,పంట పండించిన రైతులకు ప్రోత్సాహం అందించాలని ఉద్దేశం తో ఎవరు కష్టపడి పంట పండిస్తారో వారిని కాపాడుకోవాలనే ఉద్దేశంతో వారికి అదనంగా అందిస్తున్న సన్న వడ్లకు బోనస్ పథకం ద్వారా ఎంతో మంది తమ ఖాతాలలో జమ అవుతున్న డబ్బులను చూసి రైతులు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఏ ప్రభుత్వం కూడా ఇలా కష్టపడి పంట పండించిన రైతులకు ప్రోత్సాహం అందించలేదు అని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో కొండలకి,గుట్టలకి,పంట పండించని వారికి డబ్బులు ఇస్తే ఇప్పటి ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అని వారు అన్నారు,వడ్లు కాంటా పెట్టిన 24 గంటలలో డబ్బులు జమ అవుతున్నవి. ఇలా ఏ ప్రభుత్వము ఎప్పుడు అందించలేదు.అలాగే గత ప్రభుత్వ మాదిరిగా ప్రతి గింజను కొంటామని చెప్పి మధ్యలో కొనుగోలు ఆపేసి రైతులు రోడ్డు మీద పడేసినట్లుగా ఈ మా ప్రభుత్వములో ఎక్కడ కూడా రైతులు రోడ్డెక్కిన దాఖలాలు లేవు,రైతులు పండించిన ప్రతి గింజను కొనేవరకు కొనుగోళ్లు ఆపకుండా రైతులకు అన్ని విధాలా న్యాయం చేస్తున్న ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రైతుల పక్షాన,పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారు అన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలి

- వాస్తవ పరిస్థితులను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలి
- అవకతవలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, ఏం పి ఓ లు, తహశీల్దార్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన



విధానంపై అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, ఎం పి ఓ లు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ సుధీర్,సిరాజుద్దీన్ హౌసింగ్ ఏ ఈ. మహమ్మద్ ఖలీముద్దీన్, సయ్యద్ మొక్రంబాబా. డి ఇ లు,సాజిద్, ఎం. చందర్. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆద్వర్యంలో పరిగి నియోజకవర్గంలో బైక్ ర్యాలీ

**పరిగి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**

ఆరు గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని పరిగి బీజేపీ పార్టీ ఆద్వర్యంలో శనివారం నియోజకవర్గం లోని అన్ని మండలాలు వారిగా బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ మహమ్మదాబాద్ నుండి ప్రారంభమై నంచర్ల గేట్, గండిడ్ మండలం కలుపుకొని అంతారం మీదుగా కులక్చర్ల చేరుకుంది. అక్కడ తిరిగి ప్రారంభంమైన ర్యాలీ చౌడపూర్ కులక్చర్ల మండలాలను కలుపుకొని కమూన్పల్లి మీదుగా మోత్కూర్ నుంచి దోమ మండలం కలుపుకొని బాస్ పల్లి నుండి రంగాపూర్ మీదుగా పరిగి చేరుకొని పరిగి పురవీధులలో కొనసాగింది. అనంతరం పరిగి ఎస్ వి గార్డెన్ ఎర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దించే రోజులు దగ్గర ఉన్నాయని బీజెపి జిల్లా అధ్యక్షులు కూకట్ మాధవ్ రెడ్డి అన్నారు. స్థానిక ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ బలపడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని మాధవ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ముఖ్య నాయకులు ఓబిసి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప,



మేడ్చల్ జిల్లా ఇన్చార్జి గిరి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి, ప్రహ్లాద రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, సీనియర్ నాయకులు ఘనపురాం వెంకటయ్య, ఎ.వి రాములు, పెంటయ్య గుప్తా, రాము యాదవ్, యాదయ్య, అసెంబ్లీ కన్వినర్ నరసింహ, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోత్కూర్ గ్రామం లో సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

**దోమ డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రం లో ని యువత లో క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించిన సియం కప్ క్రీడల నిర్వాహణ లో భాగంగా మండల పరిధిలోని మోత్కూర్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పంచాయితీ కార్యదర్శి రవీందర్ రెడ్డి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, మోత్కూర్ కాంగ్రెస్ నాయకులు విధ్యార్ధులకు శనివారం నాడు కబడ్డీ, వాలీబాల్ ఆట పోటీలు నిర్వహించడం జరిగింది. ఆదివారం కూడా ఈ క్రీడా పోటీలు ఉంటాయని గ్రామంలోని యువకులు ఈ క్రీడలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. క్రీడల వలన విధ్యార్ధులలో యువకులలో శారీరకంగా మానసికంగా ఎదిగేందుకు గేమ్స్ ఉపయోగ పడుతాయని, అదేవిధంగా గ్రామ స్థాయి లో నైపుణ్యం కనబరిచిన వారికి తర్వాత మండల, జిల్లా స్థాయి లో ఈ క్రీడ లో పాల్గొనడానికి అర్హత సాధిస్తారని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తల పెట్టిన ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని విధ్యార్ధులు, యువకులు వినియో



గించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా విధ్యార్ధులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది. విధ్యార్ధులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి,హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, పీఈటి, ఉపాధ్యాయుల బృందం, మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె ఆనంద్ కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాఘువేందర్ రెడ్డి,కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు ఆర్థిక సహాయం

**-రూ 1లక్ష 11 వేల ఆర్థిక సహాయం అందించిన ఆర్ సి గౌడ్**

**తాండూర్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన చేసేందుకు గాను ఆ గ్రామానికి చెందిన యువజన సంఘం నాయకులు నిర్ణయించారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ తాండూర్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్సీ గౌడ్ ను చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా కోరినట్లు చెప్పారు. వెంటనే స్పందించిన ఆర్ సి గౌడ్ యువజన సంఘం ప్రతినిధులకు రూ 1లక్ష 11 వేల రూపాయలను ఛత్రపతి శివాజీ యువజన సంఘం ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్సీ గౌడ్ మాట్లాడుతూ యువకులు అందరూ కూడా ఏకమై ఒక మంచి పని తలపెట్టే నిర్ణయం



తీసుకోవడం శుభసూచకం అన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలు కూడా పేద బడుగు వర్గాల కోసమే పోరాడిన యోధుడని గుర్తు చేశారు. అంతటి గొప్ప వ్యక్తి విగ్రహానికి తాను ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా సోదర భావంతో యువజన సంఘాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘ ప్రతినిధులు గ్రామస్తులు ఉన్నారు.

## తహాశీల్దార్, ఎంపీడీవో, కార్యాలయాలను అకస్మాత్తుగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్

**బషీరాబాద్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రము లో శనివారం రోజు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ బషీరాబాద్ తాసిల్దార్, ఎంపీడీవో, వసతి గృహాలను అకస్మాత్తుగా తనిఖీ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో ధరణి కి సంబంధించిన, పలు రికార్డ్స్ ను, రికార్డు గది వెళ్లి పరిశీలించడం జరిగింది ఎంపీడీవో, ఎం ఆర్ సి, కార్యాలయంలో ఇంటింటి సర్వే డాటా గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. వసతి గృహాల్లో భోజనం గురించి మెనూ ప్రకారంగా వండి పెడుతున్నారా లేదని విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు.కొర్విచెడ్ గని ఓటర్లు వేరే గ్రామంలో ఉండడంతో మా గ్రామానికి నిధులు రాక మేము నష్టపోయినమని మా గ్రామానికి మాకే నిధులు వచ్చేటట్లు చూడాలని సబ్ కలెక్టర్ కు గ్రామస్తులు తెలపడం జరిగింది. ఈ అంశం పైన దృష్టి సారించి పరిష్కరించెలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేష్, ఎంపీడీవో, సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారి మాణిక్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, షేర్ ఖాన్ , జయకర్, హనుమంతు, గ్రామ కార్యదర్శులు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ కోసం ఈ నెల 10న బహిరంగ విచారణ

**- రంగారెడ్డి కలెక్టరేట్ కు రానున్న విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):**



ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య విచారణ కమిషన్ చైర్మన్ డా. జస్టిస్ షమీమ్ అఖ్తర్ ఈ నెల 10 వ తేది ఉదయం 10: గం లకు ఉప వర్గీకరణపై బహిరంగ విచారణ మరియు వివరణాత్మక అధ్యయనం కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగరకలాన్ రావడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి యన్ మల్లేశం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వికారాబాద్ జిల్లాకు కి చెందిన ఎస్సి సంఘ నాయకులూ, మేధావులు, పార్టీ నాయకులూ ఎస్సి ఉప కులాల వర్గీకరణ పై తమ యొక్క అభిపాయాలను ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య విచారణ కమిషన్ కి అందజేయాలని తెలిపారు.

# ఘనంగా మల్లన్న జాతర



**బషీరాబాద్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో కొర్విచెడ్ గ్రామం శనివారం రోజు శ్రీ మల్లన్న జాతరకు బషీరాబాద్, జీవన్గి,క్యాద్గిర,గంగ్వార్,నవల్గా,మసాన్ పల్లి , పలుగ్రామాల నుంచి భక్తులు పాల్గొని మల్లన్న దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.కొర్విచెడ్ గ్రామనుండి బోనాలు పల్లకి సేవ డోలు వాయిద్యాలతో మల్లన్న భక్తులు ఆలయానికి చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి గుడి పూజారితో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, నవీన్ రెడ్డి, సంజీవరెడ్డి,శ్రీనివాస్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలలో కూడ ఆదర్శంగా ఉండాలి

**-ఆదర్శ పాఠశాల, కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూర్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:**

తాండూరు మండలం జిన్గూర్తి గేటు సమీపంలో కొనసాగుతున్న ఆదర్శ పాఠశాల కళాశాలను తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు తరగతిలో భోజన విధానం, విద్యార్థులకు అందించే భోజన సౌకర్యాలపై ఎమ్మెల్యే ఆరా తీశారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి నేతృత్వంలో కళాశాల విద్యార్థులతో ప్రత్యేక సమావేశమైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించిన పాఠ్య పుస్తకాలు విద్య బోధన అంశాలపై విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. అదే విధంగా పాఠశాలలో ఏ విధమైన ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం తయారు చేసే షెడ్డు నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇటి కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, పాఠశాలఅధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**

ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా పరిగి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తో కలిసి డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్ఐ పి శంకర్



**బషీరాబాద్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు శనివారం రోజు బషీరాబాద్ ఎస్ఐ పి శంకర్ రౌడీ శీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్ఐ పి శంకర్ మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఎలాంటి గొడవలు పాల్పడకుండా మంచితనంతో మెలగాలని సూచించడం జరిగింది. డ్రగ్స్ గంజాయి వంటి పాల్పడితే ,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కొర్విచెడ్ మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న ఆర్బిఎల్ అధినేత

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**

**బషీరాబాద్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలం కొర్విచేడ్ గ్రామం మల్లన్న జాతర ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ఆర్బిఎల్ అధినేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజ లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో యూత్ ప్రభంజనం కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ ఘనంగా శాలువ పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, హనుమంతు ,సేవ్య నాయక్ గౌలి శ్రీకాంత్ సురేష్ శ్రీకాంత్ నరేష్ రవి నాయక్,ఎం నర్సింలు, జగదీష్, బి నర్సింలు ,నందు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం వచ్చింది పేద ప్రజలకు పండగే

**-అడ్వాన్స్ టెక్నాలజీ తో మీ పిల్లల్ని ప్రయోజకుల్ని చేస్తా**

**-ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తాం**

**- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూర్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి:**

రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనా కొనసాగుతుందని ప్రతి పేదవాడి ఇంటికి 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు మండలంలోని అంతారం, అల్లాపూర్, రాంపూర్ తాండా, అయినెల్లి, కోట బాసుపల్లి, కొత్లాపూర్, సంగెం కలాన్, మల్కాపూర్ తదితర గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. అదేవిధంగా రాంపూర్ తాండలో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిందని చెప్పారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా పాలన సంబరాలలో భాగంగా గ్రామాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల ద్వారా ఎంతోమంది విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం నియోజకవర్గానికి ఒక్కటి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# సాధ్యం కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో నిరసనగా బిజెపి బైక్ ర్యాలీ ...**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు...**

**- ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ...**



**కుల్కచర్ల , డిసెంబర్ 7, ప్రజా జ్యోతి**

ఆరు గ్యారంటీలు అని ప్రజలను నమ్మబలికి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ప్రజలను నట్టేట ముంచిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు,ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప ఆరోపించారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయం నుంచి పరిగి అసెంబ్లీ కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో ఆరు గ్యారంటీలు అరవై ఆరు మోసాలకు నిరసనగా రాష్ట్ర నాయకులు గిరమోని శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకట్రామిరెడ్డి, దిశా అడ్వైజరీ కమిటీ సభ్యుడు జానకి రాంచౌహాన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాటన్ పల్లి అంజిలయ్య లతో కలిసి బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చేపట్టిన బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచటం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, మండల అధ్యక్షుడు జెమిని సూర్యకాంతం, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, నాయకులు చంద్రలింగం, హన్మంతు, గుడాల వెంకటేష్, నర్సింహా రెడ్డి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన హోమ్ గార్డ్స్

**- జీతం అలవెన్సు పెంచినందుకు కృతజ్ఞతలు**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):**

హోంగార్డ్స్ అదికారుల జీతాలు అలవెన్స్ పెంచినందుకు శనివారం జిల్లా హోంగార్డు సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా హోం గార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్ మాట్లాడుతు సిఎం హోం గార్డ్స్ అధికారుల సేవలను గుర్తించి యూనిఫామ్ అలవెన్స్, పరేడ్ అలవెన్స్ లు, రోజువారీ వేతనం 1000 గా పెంచడం చాల సంతోషకరం అన్నారు. అదేవిధంగా చనిపోయిన హోం గార్డ్స్ అధికారుల కుటుంబాలను రూ.5 లక్షల నష్టపరిహారం, హోం గార్డ్స్ అధికారులకు మెరుగైన చికిత్స కొరకు హెల్త్ కార్డ్స్ లు ఇస్తాము అని తెలిపినందుకు వికారాబాద్ హోం గార్డ్స్ తరుపున కృతజ్ఞతలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇక ముందు కూడా సిఎం హోం గార్డ్స్ అధికారుల సేవలను గుర్తించాలని మనవి చేసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా హోం గార్డ్స్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**తాండూర్ డిసెంబర్ 7ప్రజా జ్యోతి :**

తాండూర్ పట్టణం ఎన్టిఆర్ కాలానికి చెందిన బిచ్చాల శ్రీనివాస్ (ఎలక్ట్రిషన్ )పనిచేసే వ్యక్తి అకాల మరణం చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బీవీజీ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారని బివిజి ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు.



# డి.ఎం.హెచ్. ఓ.ని కలిసి వినతిపత్రం అందజేసిన డాక్టర్ ప్రేమ్ కుమార్

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 07:

అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం యాక్తపురం గ్రామవాసి డాక్టర్ ప్రేమ్ కుమార్ గద్వాల్ డి.ఎం. హెచ్.ఓ.కి వినతి పత్రం అందజేసిన అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు డాక్టర్ల కు మధ్య అవగాహన పెంచాలి. కొన్ని రోజులుగా గద్వాల్ ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుతున్న పరిమాణాలు ప్రజలు భయాందోళకు గురి అవుతున్నారని పేషంట్ లకు డాక్టర్ల కు మధ్య అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని సామజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు సీరియస్ ఉన్న పేషేంట్ లను పెద్ద ఆసుపత్రి కి రెఫర్ చెయ్యాలనీ. ప్రజల ప్రాణాలతో చెలగటం చేయరాదని.అనవసరమైన రిస్క్ తీసుకోకుండా. వారికి సరియైన వైద్యం చెయ్యాలనీ.సీరియస్ ఉన్న పేషంట్ ల విషయం లో గవర్నమెంటు హాస్పిటల్ కి రిఫర్ చెయ్యాలనీ గత కొద్ది రోజులుగా గద్వాల్ ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుతున్న పరిమాణాలు చాల ఇబ్బంది కరంగా, ఉన్నాయని. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలు రోడ్డున పడ్తున్నాయాని ఇటువంటి పరిమాణాలు మళ్లీ మళ్లీ జరగకుండా డాక్టర్ లకు. ప్రజలకు మధ్య సరియైన అవగాహన ఉండడం ఏంతో అవసరమని సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.




# పశుసంపద అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు

– జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

కల్వకుర్తి, డిసెంబర్ 7( ప్రజా జ్యోతి):

పశుసంపద అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.శనివారం కల్వకుర్తి పట్టణంలోని బ్రమరాంబిక మల్లికార్జున కళాశాలలో ఏర్పాటుచేసిన పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ ఆఖరి సంవత్సరం విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ముగింపు సమావేశానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బీవి ఎస్సీ ఏ హెచ్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియ జేశారు . కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇప్పుడు క్షేత్ర స్థాయిలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపులో పాల్గొనుట ద్వారా ఎంతో అనుభవాన్ని పొందారని,. పశు సంపదకు పుట్టిన ఇల్లు అయినటు వంటి నాగర్ కర్నూల్ జిల్లాలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు నిర్వహించటం అభినందనీ యమని అన్నారు . విద్యార్థులు పశుసంపదల పరిరక్షణకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు రావాలని తెలియజేశారు.పాడి పరిశ్రమ రైతులకు లాభ సాటిగా ఉండే విధంగా కావలసిన చర్యలను సూచించ వలసిందిగా పశు వైద్య విశ్వవిద్యాలయం అధ్యాపక బృందాన్ని కోరారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి పశువులలో గోమారుల సమస్యకు పటిష్టమైన చర్యలు ద్వారా నియంత్రించడం జరుగుతుందని తెలియ జేశారు. పశువులకు ఖనిజలవణ మిశ్రమాల వినియోగం కొరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు, పునరుత్పత్తి సమస్యల పరిష్కారానికి పునరుత్పత్తి చికిత్స శిబిరాలు నిర్వహిస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య కళాశాల అసోసియేటెడ్ డాక్టర్ ఉదయ్




కుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావాన్ని పెంపొందించు కోవడానికి ఎన్ఎస్ఎస్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలియ జేశారు నాగర్ కర్నూలు జిల్లాలో మొత్తం 28 గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహించి మొత్తం 8000 పశువులకు చికిత్సలు అందించటం జరిగిందన్నారు. వెటర్నరీ యూనివర్సిటీ డి ఎస్ ఏ డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాలలో రైతులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు ఈ శిబిరాలు విద్యార్థులకు ఇటు రైతులకు ఎంతగానో తోడ్పడ్డాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్ విజయ డైరీ డిడి ధనరాజ్ ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ వెంకటరమణ డాక్టర్ కెసిఎస్ రెడ్డి డాక్టర్ లక్ష్మి డాక్టర్ విజయ్ డాక్టర్ గోపాల్ పశు సంవర్ధకశాఖ డాక్టర్లు పీవీఎస్సీ పూర్తి చేసుకున్న మొత్తం 70 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గద్వాల జిల్లా హోమ్ గార్డ్స్

–హోంగార్డ్స్ ప్రమాదంలో మరణిస్తే 5 లక్షలా ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సీఎం

గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 07:

జోగులాంబ గద్వాల్ జిల్లాలో హోమ్ గార్డ్స్ స్థాపన దినం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో విధులు నిర్వర్తిస్తున్న హోమ్ గార్డ్స్ వాళ్లు ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. హోమ్ గార్డ్స్ పట్ల ఆత్మీయతను చాటుతూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు ఈ క్రింది విధంగా వున్నాయి. హోమ్ గార్డుల దినభత్యం రూ.921 నుండి రూ. 1000కి పెంపు. వీక్లీ పరేడ్ అలవెన్స్ నెలకు రూ.100 నుండి రూ.200కి పెంపు విధుల నిర్వహణలో సహజమరణం పొందినా లేదా ప్రమాదవశాత్తు మరణం కలిగిన హోమ్ గార్డ్స్ కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయడం. ఇవేకాకుండా, ఆరోగ్యశ్రీ హెల్త్ స్కీంను హోమ్ గార్డ్స్ కు వర్తింపచేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఇవన్ని కూడ జనవరి నెల



2025 నుండి అమలు లోనికి వస్తాయని ముఖ్య మంత్రి తెలిపారు. జోగుళాంబ గద్వాల జిల్లా హోమ్ గార్డ్స్ కార్యాలయం నందు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇన్చార్జ్ ఆర్ఎస్ఐ విజయ భాస్కర్, హోంగార్డ్స్ రాజశేఖర్ మరియు పరశురాముడు, కృష్ణ, యుగంధర్, ఈశ్వరమ్మ, సురేఖ, ప్రమీల. కురుమన్న బి.కృష్ణ, శ్రీనివాస్, నిజాముద్దీన్, హుస్సేన్ లు పాల్గొనడం జరిగింది.

# 90 శాతం గ్యారెంటీలు పూర్తి హైటెక్ బస్టాండ్ ఏర్పాటుకు కృషి

–ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, డిసెంబర్ 07 ప్రజా జ్యోతి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన గ్యారెంటీలు 90 శాతం పూర్తయ్యాయని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి ఎమ్ యాదయ్య అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ఇప్పటికే 90% పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో వల్ల 1,25,000 మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడం జరిగిందని ఆర్టీసీ సంస్థకు డిపో పరిధిలో 42 లక్షల ఆదాయం వచ్చిందన్నారు నాగర్ కర్నూల్ పట్టణంలో హైటెక్ బస్టాండ్ ఏర్పాటుకు కృషి చేస్తానని, ఎలక్ట్రికల్ బస్సులతో పాటు సెమి లగ్జరీ బస్సులను త్వరలో ప్రజలకు అందుబాటు లోకి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ బాల సరస్వతి, కౌన్సిలర్లు శ్రీనివాసులు, నిజాముద్దీన్, రాజకుమార్ రెడ్డి, సునీంద్ర, సుల్తాన్, అమృత రెడ్డి తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆర్ టి సీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలెం వెంకన్న ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



నాగర్ కర్నూల్ డిసెంబర్ 07 ప్రజా జ్యోతి

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల అలవేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మార్గశిర మాసం షష్టి శనివారం నాడు సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.16 కుటుంబాలతో సామూహికంగా వ్రతాలు చేయడం జరిగిందని సత్యనారాయణ కథ విన్న వారికి ,పూజించిన వారికి, ప్రసాదాలు స్వీకరించిన వారికి ఫలితం దక్కుతుందని భక్తులకు సంకల్పించిన కోరికలు నెరవేరుతాయని ప్రతిరోజు సత్యనారాయణ స్వామి వ్రతాలు దేవాలయంలో చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త గాడి సురేందర్, అర్చకులు జయంతి శుక్లా, చక్రపాణి, ఆలయ సిబ్బంది బాబయ్య, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం



నాగర్ కర్నూల్, డిసెంబర్ 07 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ వినోబా నగర్ కాలనీలో గల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా శనివారం ఆలయ ఆవరణలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం వేద బ్రాహ్మణులచే వేదమంత్రోచ్చరణాల మధ్య వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు నర్స వెంకటేశ్వర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు మాట్లాడుతూ భక్తులకు వివాహ దోషం, సంతాన దోషం నివృత్తికి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణాన్ని వీక్షించినా, జరిపించినా దోష నివారణ జరిగి విశేష ఫలితం భక్తులకు అందుతుందని అన్నారు. సామూహిక ఒడి బియ్యం భక్తులకు తలంబ్రాల పంపిణీతో పాటు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అందించారు. ఈ కార్యక్రమంలో భూదాన సుబ్బారావు కుటుంబ సభ్యులు, కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, వేణు, వరప్రసాద్, విజయ్ కుమార్ శర్మ, డాక్టర్ ఏ. శ్రీనివాసులు, రామన్ గౌడ్, కొండల్ రెడ్డి, స్వప్న, పద్మమ్మ ఆలయ కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



కల్వకుర్తి, డిసెంబర్ 7 ( ప్రజా జ్యోతి ) :

పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య వారికి అందిస్తున్న మెనుపై ఆరా తీశారు. వసతి గృహంలోని వంటశాలను కూరగాయలు, వంట సరుకులను ,బియ్యాన్ని, క్షుణ్ణంగా పరిశీలించారు. తాజాగా ఉన్న కూరగాయలను వంటకు ఉపయోగించాలని, కుళ్ళిపోయిన కూరగాయలను, ఇతర పదార్థాలను చెత్తబుట్టలో వేయాలని, వంటశాల, డైనింగ్ హాలు వసతిగృహ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి ఎలాంటి ఆహారం అందిస్తున్నారు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు డ్రైనేజీ సమస్య ఉందని కలెక్టర్ కు సూచించగా త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వార్డెన్ కి సూచించారు. విద్యార్థులు బాగా చదివి లక్ష్యాలను చేరుకోవాలని, పాఠశాలకు తల్లిదండ్రుల కు, జిల్లాకు మంచి పేరు తేవాలని, సూచించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి తహశీల్దార్ ఇబ్రహీం,గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పార్వతమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## వాడి వేడిగా అధికారులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ల మధ్య సమావేశం

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 07:



అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తాలో మార్కెట్ యార్డ్ కమిటీ సమావేశం శనివారం రోజున నిర్వహించారు. వాడి వేడిగా అధికారులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ల మధ్య సమావేశం కొనసాగింది.సిసిఐ పత్తి కొనుగోలు నందు బ్రోకర్ మాయాజాలం చేసి. నిజమైన రైతుల పత్తిని కొనడం లేదని,మార్కెట్ యాడ్ కమిటీ ఉందా.లేదా అని రైతులు మండి పడడంతో ఎవరికోసమని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉద్యోగులు చేస్తున్న తప్పులకు మార్కెట్ యార్డ్ కమిటీపై రైతులు అబండాలు వేస్తున్నారని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ దొడ్డప్పమండిపడ్డారు.మార్కెట్ యార్డులో ఉద్యోగం చేయాలనుకుంటే చేయండి.లేదా లాంగ్ లీవ్ పెట్టి వెళ్లిపోమని మండిపడ్డారు. ఇప్పటివరకు వెయ్యి మంది రైతుల పత్తిని కొనుగోలు చేశామని, సుమారురూ.23 కోట్ల 65 లక్షల 83 వేలను రైతులకు చెల్లించమని. 73 మంది రైతులకు ఇంకా డబ్బులు చెల్లించాల్సి ఉందని మార్కెట్ యార్డ్ కార్యదర్శి ఎల్ల స్వామి తెలిపాడు.ఒరిజినల్ గా 100 టోకెన్లకు సంబంధించిన రైతుల మాత్రమే ఉన్నారని జిరాక్స్ పేపర్ తో వచ్చిన రైతుల పత్తిని కొనమంటారా లేదా మీరే చెప్పాలని వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కొందరు మా సంతకాలును కలర్ జిరాక్స్ చేసి అనుమతులు ఉన్నాయనీ కూడా చెప్పడం మాదృష్టికి వచ్చిందని ఆ అధికారి వాపోయాడు.బ్రోకర్ల మాయాజాలంతో సీసీఐ నిండిపోయిందే తప్ప నిజమైన రైతుల పత్తిని కొన్న దాఖలాలు లేవని దీంతో మార్కెట్ కమిటీకి చెడ్డపేరు వస్తుందని వైస్ చైర్మన్ కుమార్ మండిపడ్డారు.ఒక్క రైతుకు సంబంధించిన పత్తిని కూడా కొనుగోలు చేయించకపోతే మన పోస్టులు ఉండి ఏమి లాభమని సభ్యులు ప్రశ్నించారు.ఇప్పటివరకు కేవలం 21 రోజులు మాత్రమే పత్తిని కొనుగోలు చేశారని, మిగతా పత్తిని ఎలా కొంటారో చెప్పాలని మండిపడ్డారు.మార్కెట్ యార్డ్ కార్యదర్శి మాత్రం తగ్గేదిలేదు అన్నట్లుగా బ్రోకర్ల మాయాజాలం మా పని కాదని,ఎవరితోనైనా ఒక్క రూపాయి తీసుకొని పత్తిని కొనుగోలు చేయించి ఉంటే నా ఉద్యోగానికి రాజీనామా చేస్తా అని గట్టిగానే సమాధానం ఇచ్చాడు. మార్చి 31 వరకు కొనుగోలు చేస్తామని, రోజుకు 1200 క్వింటాళ్ల పత్తినీ రైతుల ద్వారా కొంటామని కార్యదర్శి చెప్పుకొచ్చాడు.మా ఉద్యోగం మేము చేస్తున్నామని,ఎక్కడ కూడా రైతులను నొప్పించే పని మేము చేయడం లేదని తెలిపారు.రైతుల పట్ల ఏ ఉద్యోగి కూడా నిర్లక్ష్యం చేయకుండా పండిన పత్తిని మొత్తం కొనుగోలు చేయాల్సిన బాధ్యత ఉందని సభ్యులు సభ్యులు తీర్మానం చేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ కు ఉన్న స్థలాన్ని పూర్తిగా ప్రభుత్వ సర్వే చేయించి.ఆ తర్వాతే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని,మార్కెట్ యార్డ్ స్థలం చాలా చోట్ల కబ్జా అయిందని సభ్యుడు శ్రీకాంత్ తెలిపాడు.

## గ్రామీణ కళలను కాపాడుకోవాలి ప్రజా నాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకం అంజన్న ఉత్తేజాన్ని నింపిన బాలోత్సవం

అలంపూర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలో శనివారం ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలోత్సవం పిల్లల పండుగ కార్యక్రమం ఉల్లాసంగా, ఉత్తేజంగా కొనసాగింది. విద్యార్థినీ విద్యార్థులకు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిభా పోటీలను నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకం అంజన్న, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హృదయ రాజు, మండల విద్యాధికారి అశోక్ కుమార్, వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు చిన్నయ్య జిహెచ్ఎం బాలాజీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆనాటి సాంప్రదాయ కళలను, కళాకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆటపాట ప్రతి ఒక్కరిలో ఉత్తేజాన్ని నింపుతుందన్నారు. సాహిత్యం కళలు సమాజ చైతన్యానికి ఎంతో ఉపయోగ పడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతిభ పోటీల ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో రచయితలుగా, కవులుగా, కళాకారులుగా, ఉపన్యాసకులుగా, ప్రజా కళాకారులుగా ఎదిగే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థుల్లో విజ్ఞానం, వినోదం, వికాసం సమపాలలో అందించడం వల్ల సమాజం పట్ల గౌరవం పెరుగుతుంది అన్నారు. శాస్త్రీయ దృక్పథంతో ముందుకు వెళ్లాలని, మూఢనమ్మకాలను విడనాడి సైన్సును ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఆడాలి పాడాలి, చదవాలి ఎదగాలి సమాజంలో ఉన్నతంగా జీవించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండలంలోని ప్రతి పాఠశాల నుండి విద్యార్థులు ప్రదర్శించిన చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జితేందర్ గౌడ్, రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకట నారాయణ రెడ్డి, ధర్మరాజు, అధ్యాపకులు సుధారాణి,ఎన్ రాముడు, డి రాజు, ఎమ్ రాముడు రేణుక, ఆయా మండలాలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిని లు అరుణ కుమారి, సువర్ణ జ్యోతి, పార్వతమ్మ, లక్ష్మి, స్వప్న, రాజారెడ్డి, మహబూబ్ సాబ్, సుశీలమ్మ, భరత్, వెంకటస్వామి, దేవేందర్, శ్రీకాంత్, సోమన్న, శ్రీకాంత్, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శి అలీ అక్బర్ ఆశన్న కళాకారులు ఈదన్న నరసింహా రాజు జగ్జీవన్ నాగేంద్ర బద్రి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్సీ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, డిసెంబర్ 07 ప్రజా జ్యోతి

తిమ్మాజీపేట మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి పిహెచ్సి భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బిజినపల్లి మండల పరిధిలోని బిజినపల్లి తండాలో మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్ వారి ఆహ్వానం మేరకు 20 KLGLSR మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం చేసి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం...

**-మూసి అభివృద్ధితో హైదరాబాద్ కు మరింత ఖ్యాతి...**
**-అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి...**
**-బిజెపి బిఆర్ఎస్ ఒకటై కాంగ్రెస్ ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తున్నాయి....**
**-6 గ్యారంటీల అమలుతో రాష్ట్రం మరింత అభివృద్ధి....**

**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సీఎం రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తామని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి,ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అన్నారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో టెంపుల్ బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయోత్సవ సభా కార్యక్రమానికి హరివర్ధన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల హామీతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అయితే గత ప్రభుత్వం కేసీఆర్ హయంలో ఆర్థిక విధ్వంసం చేసిందన్నారు. ప్రజల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుంటే భారత రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీలు ఏకమై అడ్డుకొని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. రెండు లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దేశం దృష్టిని ఆకర్షించింది అన్నారు. బిజెపి, బీఆర్ఎస్ ఒక్కటేనని చీకట్లో ఒప్పందాల కుదుర్చుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ సర్వతో ముఖాభివృద్ధికి కృషిలో భాగంగా మూసి ప్రక్షాళనతో హైదరాబాద్ నగర ఖ్యాతిని పెంచడంతోపాటు కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత రంగారెడ్డి, నల్గొండ జిల్లా రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపడితే బిజెపి, బీఆర్ఎస్ లు అడ్డుకుంటున్నాయని విమర్శించారు.



ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మూసి అభివృద్ధి ప్రక్షాళన ఆగదని అన్నారు. 6 గ్యారంటీలను అమలు చేసి రాష్ట్రంలో ఉన్న నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతారని ఈ సందర్భంగా తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జరిగే ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మ్రోగిస్తుందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల దురుద్దేశ పూరిత విమర్శలకు ఆకర్షితులై వారి మాటలు నమ్మితే నష్టపోతారన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణంతోపాటు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణా రాజ్ పుత్, ఫణీంద్ర కుమార్, సంజీవరావు, మేకల మైకల్, పొడుగు అప్పారావు, సంధ్య, రేష్మ, జోజమ్మ, 114 డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రంగస్వామి, శివ చౌదరి, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, బుచ్చి మల్లి, బాల్నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సోను, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, గిరి నాయుడు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలలో ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నాయి

**- ఏ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో నేడు ప్రజలు ఎంతో సంతోషంగా జీవనం గడుపుతున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం కావస్తున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆదేశానుసారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ లోని ఇంద్రానగర్, ఎన్టీఆర్ నగర్, శ్రీశ్రీనగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఇంటింటికి విస్తృతంగా తిరిగి కాంగ్రెస్ పథకాలను ప్రచారం చేశామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సంవత్సరం క్రితం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ప్రజల ఆదరాభిమానాలను



చూడకుంటున్నామని అన్నారు. ఉచిత విద్యుత్తు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు ప్రజల్లో ఎంతో ఆదరాభిమానాలు పొందుతున్నాయని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, గజానంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజలు ఆరోగ్య భద్రతకు ప్రతి ఒక్కరు భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**

ప్రతి ఒక్కరూ ఆరోగ్య భద్రత విషయంలో భీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మెడ్విల్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ను అమీర్ పేట్ సర్కిల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎన్ వాణి, మూసాపేట్ డిప్యూటీ కమిషనర్ బి వంశీకృష్ణ, ఎం రాజరత్నం డిఎఫ్ఓ, డాక్టర్ సతీష్, రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ప్రకారం ముఖ్యంగా మనుషులకు, వస్తువులకు ఇన్సూరెన్స్ చాలా అవసరమని, ఆరోగ్య రీతిగా మోటార్ వెహికల్స్, గృహ పరికరాలు, ప్రతిదానికి ఇన్సూరెన్స్ ఎంతో ముఖ్యమని జేబులో డబ్బు లేకున్నా మనకు ఇన్సూరెన్స్ ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఇన్సూరెన్స్ వల్ల హాస్పిటల్ లో ఏ వ్యాధినైనా నయం చేసుకోవడానికి ఆరోగ్యంగా ఉండటానికి ఎంతో మేలు చేస్తుందని, కాబట్టి ప్రతి ఒక్కరు ఆలోచించి ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడ్విల్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఈశ్వర్ రావు, కమిటీ సభ్యులు నాగేందర్ రెడ్డి, అమర్ నాథ్ రెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

# శనేశ్వర స్వామికి తిల తైలాభిషేక పూజలు



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 07ప్రజా జ్యోతి**

బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో మార్గశిర మాసం షష్టి శనివారం నాడు శ్రీ పార్థ సప్త జేష్ట మాత సమేత శనీశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ గర్వమఠం విశ్వనాథ శాస్త్రి ఒక ప్రకటనలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మాసంలో బ్రహ్మసూత్రము గల బ్రహ్మ శివుని దర్శనం చేయడం ఎంతో పుణ్యం ఫలితమని అన్నారు.అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం కల పరమశివునికి భక్తులచే సామూహిక రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెల్దండ గోపాల్ రావు,కమిటీ సభ్యులు వీరశేఖర్,ప్రభాకర్, పుల్లయ్య,ఆలయ అర్చకులు గర్వమతం శాంతి కుమార్,ఉమామహేశ్వర్,సిబ్బంది గోపాల్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 07ప్రజా జ్యోతి**

తాడూరు మండల కేంద్రంలోని కేజీవీబీ పాఠశాలతతో పాటు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని ఎండబెట్ల ప్రాథమిక పాఠశాలను శనివారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తనకి నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పలు సూచనలు చేస్తూ వంట పాత్రలు, సామాగ్రి మరియు పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు మెనూ ప్రకారం ఆరోగ్యకరమైన భోజనం అందించాలని పలు సూచనలు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి విధుల పట్ల ఎవరైనా అజాగ్రత్త వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# కబడ్డీ కిట్లు ప్రధానం కబడ్డీ సంఘం చైర్మన్ కర్ణాకర్ రెడ్డి

రంగారెడ్డి మహిళా కబడ్డీ జట్టుకు కిట్లు ప్రధానం చేసిన రంగారెడ్డి జిల్లా కబడ్డీ సంఘం చైర్మన్ యం కరుణాకర్ రెడ్డి సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో కబడ్డీ సంఘం అధ్యక్షులు యం.రవి కుమార్ కార్యదర్శి, సుధాకర్ రెడ్డి,.రాజు. ఎక్జిక్యూటివ్ మెంబర్ గోపాల్ ముదిరాజ్, యమ్మ భాష కురుమ, పల్లెల శ్రీనివాస్ రెడ్డి. చైతన్య కోచ్లు జ.చంద్రమోహన్ గౌడ్, లింగం గౌడ్ మరియు క్రీడాకారిణి, క్రీడాకారులు పలుగొనరు. రాష్ట్ర స్థాయి లో మహిళల జేటు నైపుణ్యంతో ఆడి విజయం సాధించుకొని రవలని కోరినారు. ఇట్టి మహిళల జెట్లు తేది: ఈనెల ఏడు నుండి 10 వ తారీకు వరకు స్టేడియం హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా అన్నారు

# నోటీసు బోర్డుల్లో పోలింగ్ స్టేషన్ల జాబితాల ప్రదర్శన



**యాచారం, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**

త్వరలో జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్ల కసరత్తును అధికారులు ముమ్మరంగా చేపడుతున్నారు. అన్ని గ్రామపంచాయతీల్లో ఎంపిక చేయబడిన పోలింగ్ స్టేషన్ల జాబితాలను సిద్ధం చేశారు. సిద్ధం చేసిన జాబితాలను శనివారం మండల పరిషత్ కార్యాలయంతో పాటు అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీస్ బోర్డుల్లో ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల జాబితాలపై ఈనెల 12 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అదే రోజు మండల పరిషత్ సమావేశ మందిరంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులతో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నిర్ణీత వ్యవధిలోగా అభ్యంతరాలు, ఫిర్యాదులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. జాబితాల ప్రదర్శనలో ఎంపీఓ శ్రీలత, సూపరింటెండెంట్ శైలజ, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకై వివరాల సేకరణకు సహకరించాలి

**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి**

**యాచారం, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి కోసం అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన దరఖాస్తులను సమర్పించిన వారి వివరాలను మొబైల్ యాప్ లో పొందుపరిచేందుకు ప్రజలు సహకరించాలని ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజాపాలన దరఖాస్తుల వివరాల సేకరణను శనివారం నుంచి ప్రారంభించినట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వంచే పొందుపరచబడిన ప్రత్యేక మొబైల్ యాప్ లో క్షేత్రస్థాయిలో అన్ని గ్రామ పంచాయతీల ప్రత్యేక కార్యదర్శులు వివరాలను పొందు పరచనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారు పేరు, సొంత స్థలం, ఆదాయం, గతంలో ఏదేని గృహ పథకంలో లబ్ధి పొందిన వివరాలు, ప్రస్తుత ఇంటి పరిశీలనతో పాటు ఇతర అంశాల పై సమాచారాన్ని సేకరించి ఆన్లైన్ ద్వారా వివరాలను పొందుపరచనున్నట్లు పేర్కొన్నారు. ఇందు కోసం అన్ని గ్రామ పంచాయతీల ప్రజలంతా పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని ఎంపీడీవో సూచించారు.

# త్రో బాల్ పోటీలో బంగారు పథకం సాధించిన దీరావత్ మహేష్

**శామీర్ పేట్ , డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి)**

కంబోడియా దేశంలో జరిగిన ఛాంపియన్షిప్ త్రో బాల్ పోటీల్లో భారతదేశానికి బంగారు పతకం లభించింది. ఈ నెల 4 నుంచి 7 వరకు కంబోడియాలో జరిగిన త్రో బాల్ పోటీలలో భారతదేశానికి మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం లింగాపూర్ తండాకు చెందిన దిరావత్ మహేష్ త్రోబాల్ పోటీలలో బంగారు పతకం సాధించి సత్తా చాటాడు. ఈ పోటీలలో భారతదేశానికి వైస్ కెప్టెన్ గా ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ సెక్రటరీ సింగారపు బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. త్రో బాల్ పోటీలలో బంగారు పతకం సాధించిన ధీరావత్ మహేష్ కు ఉమ్మడి శామీర్ పేట మండలంకు చెందిన క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్లు పెంచ వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ...

**- మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**



2024 ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గం న్యూ శక్తి దివ్యంగుల సంస్థ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపిని న్యూ శక్తి వికలాంగుల సంస్థ అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి చిరంజీవి, సభ్యులు వారికి స్వాగతం పలికి ఈటెల రాజేందర్ ని సన్మానించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న వారు వికలాంగులు, దివ్యంగులు కారని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికలాంగులను గౌరవిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో వికలాంగులకు రిజర్వేషన్ల వాటాను పెంచి మానసికంగా వారికి ధైర్యాన్ని ఇచ్చినటువంటి వ్యక్తి మన ప్రధానమంత్రి ని వారు తెలియజేశారు. గతంలో అనేకసార్లు దివ్యాంగుల సమస్యలపై నేను పోరాటం చేశానని, భవిష్యత్తులో కూడా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి భరోసా ఇస్తున్నాను అని తెలిపారు. తదనంతరం కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. దివ్యాంగులకు వీల్ చైర్ లను, మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు, ఇతర సంఘాల నాయకులు, దివ్యాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక వర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య శవయాత్ర... దిష్టి బొమ్మ దహనం...

**- కూకట్ పల్లి వెలమ సంఘం నేతలు...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణ రాష్ట్రం లోని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య వెలమ కులస్తులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఎర్రబెల్లి సతీష్ రావు, కంచనపల్లి నాగరాజు ఆధ్వర్యంలో కూకట్ పల్లి వెలమ కులానికి చెందిన వీర్లపల్లి శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కు విన్నవించు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకరయ్య దిష్టిబొమ్మను శవయాత్ర నిర్వహించారు. ఈ మేరకు కూకట్ పల్లి ప్రధాన రహదారి పైన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే శంకరయ్యపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెలమ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఒక కులాన్ని టార్గెట్ గా చేరడాన్ని వారు విమర్శించారు. ఒక కులాలని విమర్శించి తిట్టడంపై కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు తో పాటు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోకపోతే తమ పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒకరు అమ్మను ఎంతగా ప్రేమగా చూసుకుంటారో వారి కులాన్ని కూడా అంతగానే అభిమానిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులాలు కు సంబంధించి రాజకీయ నాయకులు ప్రస్తావించడం మంచి పద్ధతి కాదని, ఇకనైనా తీరుని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు ఆనందరావు, ఎర్రబెల్లి వాసుదేవరావు, ఉదయ్, సోమేశ్వరరావు, ప్రభాకర్ రావు, రమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి వంతెన నిర్మించండి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు/ ప్రజాజ్యోతి**



జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్ చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ మధుసూదన్ రెడ్డికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులోని ఆర్ అండ్ బి. కార్యాలయంలో. సీఈ మధుసూదన్ రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం లో చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు చేపడుతున్న ఆరు వరసల జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో.. విస్తరణ మూలంగా పటాన్ చెరు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఇది అంశంపై అప్పటి సీఈ గణపతి రెడ్డికి సైతం విజ్ఞాపన పత్రాన్ని అందించడంతోపాటు, పటాన్ చెరు పట్టణంలో స్వయంగా పర్యటించడం జరిగిందని తెలిపారు. రహదారి విస్తరణ మూలంగా వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం కలగకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన సీఈ మధుసూదన్ రెడ్డి.. ఈ అంశాన్ని జాతీయ రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి. నితిన్ గడ్కారీ దృష్టికి తీసుకొని వెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు ఆయన వెంట పటాన్ చెరు పట్టణానికి సంబంధించిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రావలసిన పరికరాలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పై ఉంది....

**– కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**

ప్రభుత్వం నుంచి దివ్యాంగులకు రావలసిన పరికరాలను అందించవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి ఐడియల్ చెరువు వద్ద ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూ శక్తి దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వికలాంగులకు బ్యాటరీ త్రీ వీల్ సైకిళ్ళు, సంక కర్రలు, చేతి కర్రలను, వీల్ కుర్చీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. వికలాంగుల అధ్యక్షులు వెంకటస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు అందించాల్సిన పరికరాలను, ఈ ప్రభుత్వం వికలాంగులకు పెంచిన పెన్షన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎల్లప్పుడూ వికలాంగులకు అండగా ఉంటాడని గతంలో తన సొంత నిధులతో వందల మందికి ఉచితంగా మోటారు సైకిళ్లను అందించామని, రాబోయే



రోజుల్లో మరి కొంతమందికి ఉచితంగా మోటార్ సైకిళ్ల అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వికలాంగులకు రావాల్సిన పరికరాలను వచ్చే విధంగా అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు కొన్ని నాగేశ్వరావు, రాష్ట్ర నాయకులు బుద్ధికొండ కిరణ్, అధ్యక్షులు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి చిరంజీవి, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా దేవవత్ నగేష్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మాదాపూర్ డివిజన్ నూతన అధ్యక్షుడిగా దేవవత్ నగేష్ ని కాంగ్రెస్ పార్టీ నియమించిన సందర్భంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘునందన్ రెడ్డి,మాదాపూర్ డివిజన్ దివంగత నాయకుడు సురేష్ నాయక్ సతీమణి దేవవత్ లక్ష్మి ప్రసన్న లు హాజరయ్యి సురేష్ నాయక్ చిత్రపటానికి పూల మాలలు వేసి. నివాళులర్పించారు ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు నగేష్ మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ దివంగత నాయకుడు సురేష్ నాయక్ తన అన్న మాదాపూర్ లో చేసినటువంటి సేవలను స్మరించుకుంటూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం పాటు పడిన వ్యక్తి అని కుటుంబ సభ్యులతో తక్కువగా ఉండీ నిత్యం ప్రజల్లో ఉన్నటువంటి సందర్భాలే ఎక్కువని తన జీవితం లో కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నో కార్యక్రమాలను చూరుకుగా పాల్గొంటూ సేవలు చేసినటువంటి వ్యక్తి అని గత బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్న సమయంలో కూడా ఎన్నో అవమానాలను సైతం ఎదురుకొని కాంగ్రెస్ పార్టీ ని వీడకుండా మాదాపూర్ లో పార్టీ ని నిలబెట్టిన వ్యక్తి సురేష్ నాయక్ అని అన్నారు మా కుటుంబానికి పెద్ద దిక్కు అయినా వ్యక్తి ఈ రోజు అకస్మాత్ గా మా నుండి దూరమవ్వడం మా దురదృష్టం అని ఒక గొప్ప వ్యక్తి తమ్ముడిగా ఉండడం నా జన్మ జన్మ ల అదృష్టం. అని మా మాకుటుంబంలో సురేష్ నాయక్ అంటే నే ఎంతో గౌరవమైన వ్యక్తి ప్రేమ అభిమానాలను ఆప్యాయతలను పంచిన వ్యక్తి అలాంటి వ్యక్తి కోల్పోవడం ఆ తర్వాత కుమారుడి మరణం తట్టుకోలేక మా అమ్మ కూడా మా నుండి దూరమవ్వడం తట్టుకోలేని విషయం అని



అన్నారు అదేవిధంగా మా అన్న సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి. పార్టీ తరపున కుటుంబానికి అండగా ఉండాలని తన తమ్ముడినైనా నన్ను గుర్తించి కాంగ్రెస్ పార్టీ 107 మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషంగా ఉందని నా పై నమ్మకం ఉంచి అప్పజెప్పిన ఈ పదవికి వన్నె తెస్తానని తన అన్న హృదయం లో పెట్టుకున్న ఆచరణలను నెరవేరుస్తానని డివిజన్ వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ. ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటానని తెలియజేశారు ఏది ఏమైనా మాదాపూర్ డివిజన్ లో తనకు అప్పజెప్పిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని తెలిపారు.ఏంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ దివంగత నాయకుడు సురేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో శ్రమించిన వ్యక్తి అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం డివిజన్ ప్రజలకోసం తపించిన వ్యక్తి అని అలాంటి వ్యక్తి మన మధ్యలో లేకపోవడం చాలా భాదకరం అని అన్నారు అయితే ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు అదే ఉద్దేశం తో సురేష్ నాయక్ తమ్ముడైన దేవవత్ నగేష్ కి మాదాపూర్ దివిజఎన్ అధ్యక్షుడి బాధ్యతను అప్పగించారు.

# బీసీలకు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు కేటాయించాలి

**-బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**

రాజ్యసభ మెంబర్ మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రం లో బీసీలకు దామాషా పద్ధతిన రిజ ర్వేషన్ కల్పించాలని అన్ని కులాలకు వెనుకబడిన వర్గాలకు విద్య వైద్యం రాజకీయం ఉద్యోగాలలోళ,అన్ని రంగాలలో బీసీ రిజర్వేషన్ కోటను అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని వెనుకబడిన వర్గాలకు రాజకీయవాట కల్పించాలని, తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ యాదవులకు బీసీలకు సముచిత స్థానం దక్కట్లేదు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది యాదవులు బీసీలు పార్టీకి పనిచేస్తూ ఉన్నారు, పార్టీని నమ్ముకుని ఉన్నారు. వారికి



నామినేటెడ్ పదవులు ఇవ్వాలని బీసీ ఐక్యవేదిక తరపున ప్రభుత్వానికి విన్న వించుకుంటున్నాం అని అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని కార్యక్రమంలో గంగాధర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అందేలా కుమార్ యాదవ్, రాజేందర్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

**-ఎన్నికైన నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి )**

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి ఎన్నికైన నాయకులు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజవర్గం లోని 132 జీడిమెట్ల డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన పులి సందీప్ గౌడ్ కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయన ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, జి బాలప్ప, డివిజన్ అధ్యక్షుడు బేకు శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, పులి అనిల్, అంజి, మల్లారెడ్డి, పులి వినయ్, యాస్కి ప్రవీణ్, పులి భాస్కర్, సోను, చంద్రశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**– ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి**

**– లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి అందజేత**



**యాచారం, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**

అనారోగ్యంతో ఉంటూ మెరుగైన ఆరోగ్యం కోసం వైద్య ఖర్చులు భరించలేని పేద ప్రజలను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకుంటుందని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మేడిపల్లికి చెందిన గడ్డం రాములు అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చుల నిమిత్తమై మాజీ ఎంపీటీసీ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోటె శ్రీశైలం సహకారంతో కుటుంబీకులు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి చొరవతో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2 లక్షల 50 వేల ఎల్ఓసి చెక్కు మంజూరు అయింది. మంజూరైన ఎల్ఓసిని కుటుంబీకులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల మెరుగైన ఆరోగ్యానికి కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షానే ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బన్నె జంగయ్య, గడ్డం కుమార్, ముంత గణేష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ బలోపేతానికి యువత మరింత కృషి చేయాలి

**– తోటకూర వజ్రేష్ యాదవ్**

**– పలువురి నాయకులను కలిసిన యువజన అధ్యక్షుడు ర్యాకల శ్రీకాంత్ గౌడ్**



**శామీర్ పేట్, డిసెంబర్ 07,(ప్రజాజ్యోతి)**

కాంగ్రెస్ బలోపేతానికి యువత క్షేత్రస్థాయిలో మరింత కృషిచేయాలని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.ఇటీవల మూడుచింతలపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ర్యాకల శ్రీకాంత్ గౌడ్ శనివారం మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లను వారి నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, చేసిన ప్రగతిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు యువత సామాజిక మాధ్యమాలను, పత్రికలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, ఎంసీ పల్లి మాజీ ఉప సర్పంచ్ వెంకటరమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణుగోపాల్, మాజీ వార్డు సభ్యులు ర్యాకల రాజేంద్రప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెర్రిపోతుల నరసింహులు, వంగ భూపాల్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, రాంపల్లి హరిబాబు, మేడిపల్లి బాలరాజ్, శ్రీకాంత్ గౌడ్, మేడిపల్లి లచ్చయ్య, మేడిపల్లి రాజు, ఉద్దెమర్రి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో క్రమ శిక్షణ, విలువలు ముఖ్యం

**– బ్యాడ్మింటన్ కోచ్, పద్మ భూషణ్ పుల్లెల గోపీచంద్**



**ముషీరాబాద్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**

క్రీడల్లో క్రమశిక్షణ, పట్టుదల, అభిరుచి వంటి విలువలు ముఖ్యమని బ్యాడ్మింటన్ కోచ్, పద్మ భూషణ్ పుల్లెల గోపీచంద్ అన్నారు. ఐదో ఎడిషన్ గాడియం సబ్-జూనియర్ బ్యాడ్మింటన్ ఓపెన్ ఛాంపియన్ షిప్-24 గాడియం స్పోర్ట్జోపియాలో శనివారం ప్రారంభమైంది. దేశ వ్యాప్తంగా 750 మంది యువ క్రీడాకారులు అండర్-11,అండర్-13, అండర్-15 వయో విభాగాల్లో సింగిల్స్, డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ ఈవెంట్స్ లో పోటీ పడుతున్నారు. పుల్లెల గోపీచంద్, గాడియం స్కూల్ చైర్మన్ నిత్యానంద రెడ్డి, సీఈఓ రామకృష్ణా రెడ్డి, స్కూల్ హెడ్ సుధేష్ణ ఘటర్జీతో కలిసి ఈ టోర్నీని ప్రారంభించారు. గోపీచంద్, గాడియం చైర్మన్ నిత్యానందరెడ్డి మధ్య జరిగిన మ్యాచ్ ప్రారంభోత్సవానికి ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ యువ క్రీడాకారుల్లో బ్యాడ్మింటన్ స్ఫూర్తిని పెంపొందించేలా భారీ స్థాయిలో ఈ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నందుకు గాడియం స్కూల్‌ను అభినందించారు. గాడియం స్కూల్ ఫౌండర్, డైరెక్టర్ కీర్తి రెడ్డి మాట్లాడుతూ పిల్లల అభివృద్ధి లో క్రీడల ప్రాముఖ్యతను వివరించారు.

## నాణ్యతగా నిర్మాణాలు చేపట్టాలి షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**– ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే**

**నందిగామ, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):**



షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. పిల్లర్ల గుంతలకు సంబంధించిన సిమెంట్ పనులు దగ్గరుండి చూశారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, అద్భుతమైన నాణ్యతతో కట్టడాలు ఉండాలని తెలిపారు. ఖర్చుకు వెనుకాడకుండా మంచి క్వాలిటీతో పకడ్బందీగా పనులు చేపట్టాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ విషయాలను ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పనులు చక్కగా ఉండాలని ఇలాంటి ఒడిదుడుకులు అవసరం లేదని నిర్మాణ విషయంలో ఏ అంశాన్ని అయినా తనతో నేరుగా ఏ సమయంలోనైనా ప్రస్తావించ వచ్చని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు నాయక్, కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజేష్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

**– గ్రంథాలయ నూతన భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**

**చేవెళ్ల డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):**



గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో రూ 1కోటి 80లక్షలతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ప్రతి ఒక్కరు చదవాలని తపన ఆసక్తి ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. విద్యకు ధనిక, పేద భేదం లేదని పేర్కొన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో విద్యార్థులకు యువతకు ఉపయోగపడే విధంగా మండల కేంద్రంలో కోటి 80 లక్షల నిధులతో గ్రంథాలయ భవనానికి భూమి పూజ చేసినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా బీసీ, మైనార్టీ ,సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో ఏర్పాటు చేసి విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తుంది అన్నారు. రాబోవు తరాలు మంచి నైపుణ్యం విద్యను పొందడం కొరకు ఈ గ్రంథాలయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో గ్రంథాలయాలు విద్యాబాండా గారాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. అవసరమైతే మరిన్ని వసతులు కొరకు అదేవిధంగా గ్రంథాలయ భవన ఆవరణలో మంచి ఆక్సిజన్ నీడనిచ్చే చెట్లు పెంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాములు, ఏఎంసీ డైరెక్టర్లు జనార్ధన్, సత్తయ్య, నరేందర్, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, రామచంద్రయ్య గౌడ్, జాంగిర్, ఎదిరే రాములు, మద్దెల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, యాదిరెడ్డి, గ్రంథాలయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పాఠశాలనైనా కుత్బుల్లాపూర్ కు తీసుకురావాలి

**– సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి )**



కేంద్ర ప్రభుత్వం నిన్న తెలంగాణ రాష్ట్రానికి జవహర్ నవోదయ పాఠశాలలను మంజూరు చేయగా అందులో ఒకటి మేడ్చల్ జిల్లాకు కూడా కేటాయించబడిందని దీనినైనా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు ఎమ్ ఎల్ ఏ, ఎమ్ ఎల్ సి లు కలిసి నవోదయ పాఠశాలనైనా కుత్బుల్లాపూర్ కు తీసుకువచ్చేందుకు కృషిచెయ్యాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ కు మంజూరైన గురుకుల కళాశాల,మెడికల్ కళాశాల,గురుకుల విద్యాలయం లు ఇతర ప్రాంతాలకు తరలి పోయాయని వాటి గురించి ఇప్పటివరకు సిపిఐ తప్ప ఇతర రాజకీయ పార్టీలు నేటివరకు మాట్లాడిన సందర్భాలు కానీ, వాటిని ఇక్కడికి తీసుకురావడనికి ఎటువంటి ప్రయత్నాలు చెయ్యలేదని ఇప్పటికైనా అధికార పార్టీ కంగ్రెస్ నాయకులు,స్థానిక శాసన సభ్యుడు వివేకానంద లు చొరవ తీసుకొని అన్ని రాజకీయ పార్టీలను సీఎం దగ్గరికి తీసుకెళ్లి మన ప్రాంతానికి మంజూరు అయిన వాటిని మన ప్రాంతానికి వచ్చే లాగా చూడాలని అన్నారు. ఒకవేళ వారికి ప్రజల పై ప్రేమ లేకపోతే, వారికి సమయం లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో అన్ని పార్టీలను ఆహ్వానిస్తామని అప్పుడు తేదీ ఖరారు చేసి వెళ్దామని దానికైనా సిద్ధం కావాలని కోరారు.

## బి. ర్.స్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ భూమి ఆక్రమణ..

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి )**



సర్వేనెంబర్ 120/6/2 దొమ్మర పోచంపల్లి, దుండిగల్ మండల్లో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు (2019) టీఆర్ఎస్ జిల్లా కార్యాలయం కోసం40 లక్షలకే ఏకరం తక్కువ ధరకే కేటాయింపులు చేయడమే కాకుండా, టీఆర్ఎస్ కార్యాలయం నిర్మాణంలో ఎకరము కన్నా అదనంగా పది గుంటలు ఆక్రమణ, అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని దుండిగల్ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేయడం జరిగింది.

# టిపిసిసిఎస్ మండల అధ్యక్షులుగా పూజారి రాకేష్

- నియామకపత్రం అందజేసిన ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- రాహుల్ గాంధీని ప్రధానిగా చేసే లక్ష్యమే సేవాదళ్ కార్యక్రమాలు
- ప్రభుత్వానికి ప్రజలకు సేవాదళ్ కార్యకర్తలు వారధిలా పనిచేయాలి
- నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు రాకేష్ కృతజ్ఞతలు



యాచారం, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షులుగా పూజారి రాకేష్ కుమార్ నియమితులు అయ్యారు. ఈ మేరకు రాకేష్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ముఖ్య లక్ష్యంగా సేవాదళ్ కార్యక్రమాలు కొనసాగిస్తామన్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన సంస్థలలో ముఖ్యమైన సంస్థ సేవాదళ్ అని కొనియాడారు. అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ను బూత్ స్థాయి నుంచి పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరడానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సేవాదళ్ కార్యకర్తలు వారధిల పని చేయాలన్నారు. అనంతరం రాకేష్ కుమార్ మాట్లాడారు. తనపై నమ్మకంతో మండల సేవాదళ్ అధ్యక్షులుగా నియమించినందుకు మల్రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పని చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు, రాష్ట్ర కార్యదర్శి కాయల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మస్కు నర్సింహా, గులాం అక్బర్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్, గున్గల్ మాజీ ఎంపీటీసీ కాశమల్ల యాదయ్య, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొట్టం మహేష్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ శక్తి యుక్తులే ప్రభుత్వానికి కీలకం




- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- కార్యకర్తలను ఎల్లవేళలా కాపాడుకుంటాం
- షాద్ నగర్ యువజన కాంగ్రెస్ సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- యువజన కాంగ్రెసులో పదవులు పొందిన వారికి ఎమ్మెల్యే సన్మానాలు

నందిగామ, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):

ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ శక్తి యుక్తులే ఎంతో కీలకమని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" స్పష్టం చేశారు. శనివారం యువజన కాంగ్రెస్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన పలువు యువ నాయకులను ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మోహన్ నేతృత్వంలో పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, పార్లమెంటరీ నేత కే పురుషోత్తం రెడ్డి, సయ్యద్ ఖదీర్, ముబారక్ ఖాన్ తదితరులును యువ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో యువజన కాంగ్రెస్ విభాగం ఎంతో పటిష్టమైనదని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తకు కష్టం వస్తే తాను ఏం చేయడానికి అయినా సిద్ధమేనని పార్టీని అన్ని విధాల బలోపేతంగా పెట్టిన ప్రతి యువ నాయకుడికి పాదాభివందనం అంటూ ఎమ్మెల్యే అన్నారు. పార్టీ కోసం, కార్యకర్త కోసం తాను దేనికైనా కుడా వెనకడబోనని స్పష్టం చేశారు. పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమమైనా ఎంతో ధైర్యంగా కార్యక్రమాలను ముందుకు నడిపించేది యువజన కాంగ్రెస్ నాయకులేనని ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీలో కష్టపడి పని చేసే యువజన కాంగ్రెస్ నాయకులకు భవిష్యత్తు ఎంతో కీలకంగా ఉందని గుర్తు చేశారు. కొందరిలో అభిప్రాయ విభేదాలు ఉన్నప్పటికీ పార్టీ పటిష్టత కోసం అందరూ కలిసి ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కృష్ణా రెడ్డి, రఘునాయక్ చల్లా శ్రీకాంత్ రెడ్డి, జితేందర్ రెడ్డి, చంద్రశేఖర్, జాంగారీ రవి తదితరులతోపాటు యువజన కాంగ్రెస్ నేతలు అందేమోహన్, పులిమామిడి రాజేష్, ఆమెర్, ప్రేమ్ నాయక్ తదితరులు ఉన్నారు.




# ఎల్వీపీఈఐ, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఈహెచ్‌ఏసీ సమావేశం



ముషీరాబాద్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :

ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్(ఎల్వీపీఈఐ), ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సంస్థలు ఎనిమిదో ఈ క్విటబుల్ హెల్త్‌కేర్ యాక్సెస్ కన్సార్టియం (ఈహెచ్‌ఏసీ) సభ్యుల సమావేశాన్ని డిసెంబర్ 6, 7వ తేదీల్లో నగరంలోని ఎల్వీపీఈఐ క్యాంపస్‌లో నిర్వహించినట్లు ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6న ప్రారంభమైన ఈ సమావేశానికి ఎల్వీపీఈఐ, ఫెర్నాండెజ్ ఫౌండేషన్, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఐఐఎం ఉదయపూర్ సెంటర్ ఫర్ హెల్త్ కేర్, సెయింట్ జాన్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, అరవింద్ ఐ కేర్ సిస్టమ్ వంటి సంస్థల నుంచి చాలా మంది హాజరయ్యారని తెలిపారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్, ఈహెచ్‌ఏసీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ డీవీఆర్ శేషాద్రి మాట్లాడుతూ అందరికీ సమానమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి కొత్త, మెరుగైన నమూనాలను అభివృద్ధి చేయడం, అధ్యయనం చేయడం, ప్రోత్సహించడం దీని ఉద్దేశ్యం అని అన్నారు.

# కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకారమే

- జై భీం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్
- ఉన్మాద చర్యను ఖండిస్తూ ఘన నివాళి



యాచారం, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):

ఇటీవల జరిగిన కానిస్టేబుల్ నాగమణి హత్య ముమ్మాటికీ కుల దురహంకారంతో పరువు కోసమే జరిగిన హత్య అని దీనిని ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని నందివనపర్తి జై భీం ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఉన్మాద చర్యను ఖండిస్తూ నాగమణి చిత్రపటానికి సభ్యులంతా పూలమాలల తో నివాళి అర్పించారు. అనంతరం యూత్ అధ్యక్షులు మరాటి వివేక్ మాట్లాడారు. మాల కులస్థుడిని పెళ్లి చేసుకుందన్న నెపంతోనే జరిగిన హత్య అని దీన్ని కొన్ని కుల సంఘాలు ఆస్తి తగాదాగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తూ బాధితుడు శ్రీకాంత్ పైకి నెపం నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. నచ్చిన వారిని పెళ్లి చేసుకోవచ్చనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. కేవలం కుల వివక్షతో ప్రాణాలు తీయడం దుర్మార్గమని నిందితుడిని కఠినంగా శిక్షించాలని అన్నారు. శ్రీకాంత్ కి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తెలగమల్ల నరేందర్, ప్రశాంత్, మరాటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను ప్రదర్శించిన అధికారులు



**శామీర్ పేట్ , డిసెంబరు 7 (ప్రజాజ్యోతి)**

శామీర్ పేట మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల ఎన్నికల ముసాయిదా ఓటర్ జాబిత ప్రతులను నోటీస్ బోర్డులో ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో మమతాబాయి తెలిపారు. శనివారం శామీర్ పేట మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డులో ముసాయిద ఓటర్ల జాబీత ప్రతులను మండల అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎం పీ డీ ఓ మమతాబాయి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో ఎన్నికల కోసం వార్డుల వారిగా పోలింగ్ కేంద్రాల ఓటర్ల ముసాయిద జాబితాను అధికారులు మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డ్ లో ఏర్పాటు చేశారని, ఈ ఓటర్ల జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12 లోపు లికిత పూర్వకం గా ఓటర్లు మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు.

## కుటుంబ కలహాలతో వివాహిత మహిళ మృతి

**-ఒంటిపై పెట్రోల్ పోసుకొని చికిత్స పొందుతూ మహిళ మృతి**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 07:**



భర్త అత్త వేధింపులు భరించలేక మనస్థాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకొని చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం ఐజ మండలం సంకా పురం గ్రామంలో చోటు చేసుకుంది. మహిళ మృతి పై శాంతినగర్ సిఐ వివరాలు వెల్లడిస్తూ ఉప్పల గ్రామము గ్రామానికి చెందిన అనితకి సంకా పురం గ్రామానికి చెందిన భీమరాయుడు కి సంవత్సరం క్రితం వివాహం చేయడం జరిగినది.వివాహమైన కొత్తలో మూడు నెలలు బాగానే ఉన్నప్పటికీ మూడు నెలల తరువాత తరచూ భార్యాభర్తలకు గొడవలు జరుగుతూ ఉండేవని భర్తకు తోడుగా అత్త ఇద్దరు కలిసి అనితను ఇబ్బందులకు గురి చేసేవారని ఆ క్రమంలోనే గురువారం రాత్రి అనితను భర్త బీమా రాయుడు వేధించి కొట్టడం జరిగిందని. శుక్రవారం ఉదయం మరొకమారు ఆమెను వేధించే కొట్టడమే కాకుండా నేను ఇంటికి తిరిగి వచ్చే సమయానికి నీవు ఇంట్లో ఉండకూడదని లేదా చనిపోవాలని లేదంటే మా అమ్మ నేను కలిసి నిన్ను తగలబెడతామని భర్త బీమారాయుడు గద్వాలకు వెళ్లడం జరిగింది.తీవ్ర మనస్థాపానికి గురైన అనిత భర్త,అత్త పెట్టే బాధలు భరించలేక శుక్రవారం మధ్యాహ్నం సమయములో భర్త వచ్చేసరికి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నదని స్థానికుల సహకారంతో చికిత్స నిమిత్తం కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించడం జరిగిందని పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యరాత్రి అనిత చనిపోవడం జరిగిందని మృతి చెందిన అనితకు ఒక బాబు ఉన్నాడని సీఐ తెలిపారు.భర్త,అత్త వేధింపుల వల్లనే అనిత చనిపోయిందని అనిత మృతికి కారణమైన భర్త ,అత్తలపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

## పారిశుధ్ధ్య కార్మికులకు అండగా ఉంటాం షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**- ఎమ్మెల్యేకు మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ద కార్మికుల వినతి**




**నందిగామ, డిసెంబర్ 07(ప్రజాజ్యోతి):**

మున్సిపల్ కాంటాక్ట్ పరిశుద్ధ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల ఉద్యోగాల క్రమబద్ధీకరణ, జీతాల పెంపు మరియు సరైన పని సమయాల నిర్వహణ కోసం చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే విల్లపల్లి శంకర్ ను శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. షాద్ నగర్ మున్సిపాలిటీ లో అంకిత భావంతో పని చేసే 120 కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులు షాద్ నగరం యొక్క పరిశుభ్రత, పారిశుధ్యాన్ని నిర్వహించడంలో కీలక పాత్ర' పోషిస్తారని నివాసితులందరికీ ఆరోగ్య కరమైన వాతావరణాన్ని నిర్ధారిస్తారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అయినప్పటికీ, వారి ముఖ్యమైన సహకారం ఉన్నప్పటి కీ, వారిలో చాలా మంది సక్రమంగా లేదా తాత్కాలిక ఉద్యోగ స్థితి, సరిపోని జీతాలు మరియు అత్యధిక పని గంటలతో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాల నేపథ్యంలో కార్మికుల అభివృద్ధికి చర్యలను పరిగణనలోకి తీసుకోవాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఉద్యోగాల క్రమబద్ధీకరణ: మునిసిపల్ పారిశుద్ధ కార్మికులకు శాశ్వతమైన, క్రమమైన ఉపాధి కల్పించాలి, మన నగర సంరక్షణకు రోజువారీగా సహకరిస్తున్న ఈ కార్మికులకు ఉద్యోగ భద్రత మరియు స్థిరత్వం హామీ ఇవ్వాలి. మునిసిపల్ స్వీపర్ల ప్రస్తుత జీతాలు సరిపోవు మరియు పెరుగుతున్న జీవన వ్యయానికి సరిపోలడం లేదు. వారి కృషి మరియు వారి విధుల పట్ల నిబద్ధతను ప్రతిబింబించే వేతన సవరణ చేపట్టాలని, సరైన పదివేల లను దృష్టిలో పెట్టుకొని కార్మికులలో చాలా మంది తరచుగా నిర్ణీత గంటలు లేకుండా పని చేస్తున్నరని, ఇది అనవసరమైన ఒత్తిడి మరియు అలసటకు దారితీస్తుందన్నారు. కార్మిక ఉద్యోగుల కోసం సరైన పని గంటలు మరియు షెడ్యూల్ ఏర్పాటయ్యాయని, తద్వారా మా విధులను సమర్ధవంతంగా నిర్వర్తించ వచ్చని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉద్యోగాల క్రమబద్ధీ కరణ, జీతాల పెంపు మరియు సరైన పని సమయాలు కార్మికుల మనోధైర్యాన్ని పెంపొందించడమే కాకుండా మన నగర పారిశుద్ధ్య ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యక్షంగా దోహదం పడతాయన్నారు. ఈ అంశాలను పరిగణిస్తారని లేవనెత్తిన సమస్యలను పరిష్కరించడంలో మీ జోక్యాన్ని దయతో స్వీకరించాలని వరుకూరగా వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## అబద్దాలతో ఏడాది గడిచింది మాయల మరాఠీ ప్రభుత్వం కాంగ్రెస్

**- జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**
**- భారతీయ జనతా పార్టీ: రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి**
**- కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్**
**- మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**



సభా అధ్యక్షుడు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సరూర్నగర్ ఇండోర్ స్టేడియం లో కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై బిజెపి బహిరంగ సభ నిర్వహణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేని ప్రభుత్వం ఎన్నికలలో రెండు వారాల ముందే అమలుకు సాధ్యం కానీ హామీలను మేనిఫెస్టోలో చేర్చి మాయం మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కేవలం 6 గ్యారంటీలు అనే మాటలు చెప్పి నాలుగు గ్యారంటీలకు పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు 2500 ఇస్తా అని ఇవ్వలేని ప్రభుత్వం ఆర్టీసీ ఉచితం చేసి ఉన్న బస్సులను పీకేసిన వైనం రైతుబంధు రైతు భరోసా ఇప్పటికీ అందలేదు ప్రజలు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాదు మమ్మల్ని చల్లగా బతకనివ్వు అనే ఆవేదన పొందుతున్నారు ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కొనే వడ్లు కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ ద్వారానే 25 వేల కోట్లు ఇస్తున్నందుకే కొనుగోలు చేస్తున్న ది బీసీలకు కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్లో కెసిఆర్ ప్రభుత్వం మోసాలు చేసింది. అని చెప్పి అదే బాటలో నడుస్తున్న రేవంత్ రెడ్డి పరిపాల స్థానిక సంస్థలలో బిజెపి అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరుచున్నాము. హైదరాబాద్ అభివృద్ధి చెందిందంటే మోడీ వల్లనే బంగ్లాదేశ్ లో హిందువుల మీద దాడి భాగ్యనగర్ దేవాలయంలో మీద దాడి ప్రజలందరూ గమనించి జిహెచ్ఎంసిలో మళ్లీ బిజెపికి పట్టం కట్టాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి, హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, నాయికోటి పవన్ కుమార్ చింతల అరుణ సురేందర్ యాదవ్, మొద్దు లచ్చి రెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి,గడ్డి అన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వెల వెలబోతున్న ఘట్కేసర్ ని చూసి బాధేస్తుంది మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్

**ఘట్కేసర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ పట్టణ పరిధిలో ఆర్ఓబి నిర్మాణం పూర్తి చేయాలనీ ప్రజలు పార్టీలకు అతీతంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలపడానికి శనివారం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సమస్య పరిష్కారానికి గానీ, ఒక రోడ్డు, బ్రిడ్జి కావాలని దీక్షలు చేయడం చూసాను గానీ నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి గత 17 సంవత్సరాల నుండి వంతెన పనులు బిల్లు రాక విడుదల చేయాలని ఇలా నిరాహార దీక్షలు చేయడం మొదటి సారి చూస్తున్నని అన్నారు. సంఘీభావం కోసం రాలేదని ఈ సమస్య పరిష్కారానికి నా బాధ్యత కూడా ఉందని వచ్చానని, త్వరలో ఘట్కేసర్ వాసులు తీపి కబురు వింటారని, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వాలు నడుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రిలే నిరాహార దీక్షలో కూర్చున్నవి హనుమాన్, ఏస్.రమేష్, సిహెచ్.రవిశంకర్, ఎం.పవన్, ఎం.నరేష్ ముదిరాజ్, కె.ఉదయ్, పి.సుమిత్ కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, ఘట్కేసర్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్కేసర్ రైతు సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి, ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, సారా శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు, ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు బచ్చు ప్రమోద్ గుప్త, కమలాకర్, ఎండి సిరాజ్, నాయకులు సారా మురళి గౌడ్, కరుణకర్, కంభం లక్ష్మారెడ్డి, రిటైర్ హెడ్మాస్టర్ మారయ్య, బచ్చు నగేష్ గుప్తా, విక్రాంత్ రెడ్డి, పల్లె విజయ్ గౌడ్, యశ్పాల్ గిరి, రొడ్డ యాదగిరి, ఎర్రోళ్ల సత్తి, భోగ అర్జున్,అభిమన్యు గౌడ్, గడ్డం నరేష్ ముదిరాజ్, నాగరాజు గౌడ్, అంజయ్య చారి, అనిల్, బానుక నవీన్, సయ్యద్ అబ్దుల్ ఎజాస్, జహంగీర్, అస్లం పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్ట్

-15 లక్షల విలువ చేసే 26కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న శామీర్ పేట్ పోలీసులు
-గంజాయికి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు
-గంజాయి తరలించే వ్యక్తుల సమాచారం ఇవ్వండి.. గోప్యంగా ఉంచుతాం
-పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు



శామీర్ పేట్, డిసెంబర్ 07,(ప్రజాజ్యోతి)

మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలోని బావార్చి ఎదురుగా ఉన్న ఓపెన్ వెంచర్ వద్ద గంజాయిని సరఫరా చేస్తున్న నిందితులను శామీర్ పేట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన శనివారం శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పేట్ బషీరాబాద్ ఏసీపి రాములు వివరాలు వెల్లడించారు.శామీర్ పేట్ పోలీసులకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఇతర రాష్ట్రాల నుండీ తక్కువ ధరల్లో గంజాయిని కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్న గంజాయి ముఠాను అరెస్ట్ చేశారు. గంజాయి సరఫరా చేస్తున్న వారిలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ముగ్గురు, హైదరాబాద్ పాతబస్తి ప్రాంతానికి చెందిన మరో నలుగురు కొనుగోలు చేస్తున్న వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు.ఏడుగురు వారి వద్ద నుండి 26 కిలోల గంజాయి, ఒక కారు, రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీటి విలువ మొత్తం దాదాపు రూ.15 లక్షల వరకు ఉంటుందని ఏసీపీ రాములు తెలిపారు.ఈ ఏడుగురిలో ఓ మైనర్ బాలికతో పాటు గీత మండల, రితమిత్రా అనే మహిళలు ఉన్నారు. నయన్ దాస్, రోహిత్,రాజ్ సింగ్ తోపాటు అనికేష్ సింగ్ అనే పాత నేరస్తులు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తి మీనా భాయ్ పరారీలో ఉన్నట్లు ఏసీపీ రాములు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో షామీర్పేట్ సీఐ శ్రీనాథ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఎస్సై పరశురాం పాల్గొన్నారు. నాయక్ హారిక తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ

- భక్తి భావం అలవర్చుకోవడం వల్లే శాంతియుత సమాజం
- భజన కీర్తనలతో మార్మోగిన అయ్యప్ప నామస్మరణ
- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమ్మరి రాము ఆధ్వర్యంలో అయ్యప్ప పూజ కార్యక్రమం



మొయినాబాద్ డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):

మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి అనుబంధ గ్రామం జీవన్ గూడాలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి రాము ఆధ్వర్యంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమం ఆయన స్వగృహం లో భక్తజన సందోహం నడుమ భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప భజన కీర్తనలతో అలరించగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ పూజా అభిషేకాలతో అయ్యప్ప స్వామి నామ స్మరణ మార్మోగింది. భక్తి శ్రద్ధలతో భక్తులు వేలాదిగా పాల్గొని అయ్యప్ప స్వామిని దర్శించు కున్నారు. భక్తి భావం అలవర్చుకోవడం వల్లే శాంతి యుత సమాజం నెల కొంటుందని అయ్యప్ప స్వాముల పూజలతో సమాజానికి మేలు జరగాలని పాల్గొన్న వారంతా ఆకాంక్షించారు. గురు స్వామి రమేష్ వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అల్పాహారం నిర్వహించారు. మహా పడిపూజలో అయ్యప్ప, భక్తజన సందోహం అశేషంగా పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయ ప్రధాన ద్వార స్థాపన..

- పునర్నిర్మాణంలో భాగంగా చురుగ్గా కొనసాగుతున్న ఆలయ పనులు..
- తమిళనాడు శిల్పులచే నిర్మాణం పనులు...
- కృష్ణ శిలలతో ఆలయ నిర్మాణం ప్రత్యేక ఆకర్షణ...



మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణ పనులలో భాగంగా ఆలయ ధర్మకర్తలు ఆలయ ప్రధాన ద్వార స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల చే ఈ కార్యక్రమానికి నిర్వహించారు. సుమారు 250 సంవత్సరాల చరిత్ర కలిగిన వేణుగోపాల స్వామి ఆలయం మంటపం మరియు గోపురం భాగం పాక్షికం గా దెబ్బతినడంతో ఆలయ ధర్మకర్తలు ఆలయాన్ని తొలగించి అదే స్థానంలో సుమారు రెండు కోట్ల వ్యయంతో తమిళనాడు శిల్పులచే పునర్నిర్మాణ పనులు చేపట్టారు. తమిళనాడు కు చెందిన 15 మంది శిల్పులు ఆలయ నిర్మాణ పనుల్లో పాలుపంచు కుంటున్నారు ఈ ఆలయం నిర్మాణం లో పూర్తిగా ఆళ్లగడ్డ నుండి తెప్పించిన కృష్ణ శిల నల్లరాతిని వాడి నిర్మాణం చేపట్టడం విశేషం, తమిళ నాడు శిల్పులు ఆ రాతిని తమ నైపుణ్యాన్ని చాటి అందంగా మలిచి ఆలయాన్ని సుందరంగా నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగానే బాలాలయం నిర్మించి దాంట్లో వేణుగోపాల్ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి స్వామివారికి నిత్య పూజలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి, వైకుంఠ ఏకాదశి నాడు ఆలయాన్ని సుందరంగా అలంకరించి ప్రతి ఏలా పెద్ద ఎత్తున వేడుకలు ఇరువుతున్నారు. ఆలయ ధర్మకర్తలు స్వర్గీయ శేషాచారి పంతులు గారి కుమారులు తమ భుజాలపై వేసుకొని సొంత నిధులతో ఆలయ పునర్నిర్మాణ పనులను చేపట్టారు. నిర్మాణంలో అధిక భాగం పనులు పూర్తయ్యాయని వచ్చే ఉగాది నాటికి పూర్తి నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు...

# ఉపాధి హామీ లో పని చేసి నెలలు గడుస్తున్న కూలీలకు వేతనం రాకపోయే

-ఉపాధి హామీ పనిచేసిన కూలీలకు వెంటనే వేతనాలు అందించాలి
-ఉపాధి హామీ కూలీలల గోడు.
-బి దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



రాయపోల్ డిసెంబర్ 7 ప్రజా జ్యోతి

గజ్వేల్ పిడిచెట్ గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పని చేస్తున్న కూలీల మాటల్లో చేసిన పనికి వేతనం కోసం నెలలుగా ఎదురుచూపులని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు దళిత బహుజన ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పని చేసిన పనికి దగ్గా వేతనం కోసం నెలలు గడిచిపోతున్న ఎదురు చూస్తున్న ఉపాధి కూలీలు అన్నారు, పిడిచేట్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న స్థలం దగ్గరికి వెళ్లి కూలీలతో మాట్లాడి కూలీల మాటల్లో నిరంతరం పనిచేస్తున్న నెలలు గడుస్తున్నా సరిగా రాని వేతనాలు అని బ్యాగరి వేణు కూలీల ల గోడును వివరించారన్నారు, పిడిచెట్ నుండి కొల్గుల్ రోడ్డు పక్కన ఉన్న చెట్ల చుట్టూ గడ్డి చేకడం ఇతర పనులు గత ఐదు నెలల క్రితం పనిచేసిన పైసలు ఇదివరకు రూపాయి కూడా రాలేదని అన్నారు, వేతనాలు రాకపోతే కూలీలు రానున్న రోజుల్లో ఉపాధి హామీ పథకం పనికి వెళ్లాలంటే నిరాకర కు గురవుతున్నానన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 300 రూపాయలు పేరుకే కానీ,కూలీలకు 100 రూపాయల నుంచి 200 రూపాయలే అది కూడా నెలలు సంవత్సరాలు గడిచిపోయిన తర్వాత పడుతున్నాయన్నారు, తెలంగాణ రెండో కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దళిత బహుజన ఫ్రంట్ తరపున తెలంగాణ యావత్ ఉపాధి హామీ కూలీల తరపున విజ్ఞప్తిగా ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ ఉన్న వేతనాలు వెంటనే చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తెలంగాణ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు,అలాగే దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమ కరపత్రాలు ఆవిష్కరించాలన్నారు ఈ కార్యక్రమంలో కూలీలు మల్లయ్య, యాదయ్య, బుచ్చయ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక పనులు ప్రారంభం



పరిగి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):

పరిగి పురపాలక పరిధిలో ని ఎస్సీ స్మశాన వాటిక పనులను శనివారం కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ తో కలిసి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ప్రారంభించారు. పరిగి పురపాలక సంఘ పరిధిలోగల ఆరో వార్డుల్లో ఎర్రగడ్డ పల్లి సుల్తాన్ నగర్ కాలనీవాసులకు ఎస్సీ స్మశాన వాటిక పనులను 5 లక్షల రూపాయల తో ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పుర పాలక కౌన్సిలర్స్ వెంకటేష్, శ్రీనివాస్, నాయకులు మొగులయ్య, భీమన్న, యాదయ్య, నరేష్, ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలను ఆదుకోవడం ప్రభుత్వ లక్ష్యం






**మొదటి ఫేజులో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల మంజూరు**

**రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల 50 వేల ఇండ్లు మంజూరి వర్చువల్ గా ప్రారంభించిన దేవాదాయ ధర్మాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**లి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మొబైల్ యాప్ సర్వే విధానంపై అవగాహన సమావేశం**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి :** నారాయణఖేడ్ నియోజకవర్గం లోని పెద్ద శంకరంపేట ఏ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ప్రత్యేక మొబైల్ యాప్ లో నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పక్కాగా లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఆన్లైన్ లో సజావుగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ డివిజన్లు, వార్డులలో క్షేత్రస్థాయిలో చేపట్టే సర్వే ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారుల గుర్తింపు కోసం ప్రభుత్వం రూపొందించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాల్సిన విధానంపై మున్సిపల్ కమిషనర్లు, ఆయా మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. మొబైల్ యాప్ ను వినియోగిస్తూ క్షేత్రస్థాయిలో సర్వే చేయాల్సిన తీరును ఒక్కో అంశం వారీగా కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకు వెళ్లి ఏయే అంశాలను పరిశీలించాలి, మొబైల్ యాప్ లో వివరాలను ఏవిధంగా పొందుపర్చాలి అనే అంశాలను పీ.పీ.టీ ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయి సర్వే కోసం ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఇతర సిబ్బంది అందరికి యాప్ ద్వారా సర్వే జరపాల్సిన విధానంపై శనివారం అన్ని మండలాలలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓలు, తహసీల్దార్లను ఆదేశించారు. సర్వే సందర్భంగా దరఖాస్తుదారుల వివరాలను పక్కాగా సేకరిస్తూ, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా యాప్ లో వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరపాలని అన్నారు. ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించిన కలెక్టర్, ఇదివరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో చోటుచేసుకున్న పరిణామాల గురించి ఈ సందర్భంగా ఉటంకించారు. ఎలాంటి వివాదాలు, అవకతవకలకు తావులేకుండా సర్వే ప్రక్రియను నిజాయితీగా, నిబద్ధతతో చేపడుతూ గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా, తహసిల్దార్ గ్రేసీబాయి, ఎంఈఓ వెంకటేశం పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ పాలనకు ఏడాది...

**తెలంగాణ పునర్నిర్మాణానికి ఇది పునాది...**

**ఏడాదిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిన ప్రభుత్వం భవిష్యత్ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుంది...**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...**

**కూకట్ పల్లి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం బి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బాలాజీ నగర్, కేపీహెచ్ బి డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్ లు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలకు ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత గుప్తా, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని, భవిష్యత్ నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుందని, ఇప్పటికే ఎక్కడా లేని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి, సన్నాలకు బోనస్ ఇచ్చిందని అన్నారు. భారతదేశంలోనే తొలిసారి 50 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేసింది. ఆరోగ్యశ్రీ రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. మహిళలకు ఉచిత బస్సు, గృహ జ్యోతి పథకం కింద



రూ. 500 వంట గ్యాస్ సిలిండర్, జీరో కరెంట్ బిల్ వంటి పథకాలు పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. అందుకే ఆ పార్టీని ప్రజలు ఓడించారని అన్నారు.

**మూసాపేట్ లో..**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లో ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కాల్వ సుజాత గుప్తా, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ బొలిశెట్టి నాగలక్ష్మి శిరీషకు కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి నాగలక్ష్మి శిరీష మాట్లాడుతూ కాల్వ సుజాత కాంగ్రెస్ పార్టీలో ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారని, అలాంటి సుజాత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని, వారి స్ఫూర్తితో నేను ముందుకు నడుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, సాధు ప్రతాప్ రెడ్డి, విట్టల్ రెడ్డి, గోపిశెట్టి రాఘవేందర్, గూడెపు నాగరాజు, మేకల మైఖేల్, డివిజన్ అధ్యక్షులు, మొయినుద్దీన్, సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్లు జమీల్, ఫణి కుమార్, సుధాకర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి జహంగీర్, కూకట్ పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి సలీం, కలికోట బాలరాజ్, మహేష్, రంగస్వామి, అంజి రెడ్డి, కనకయ్య, సుంకన్న, సంజీవ, అప్పారావు, పవన్, జిబిన్, అక్బర్, నరేష్, ఏ బ్లాక్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు మారుతీ, జోజమ్మ, రజిత, భారతమ్మ, రేష్మ, కృష్ణవేణి, బొలిశెట్టి శిరీష, వాణి, సుజాత, సుధా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.